


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 29 MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 72 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 29 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 72 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- చివరి ధాన్యం గింజవరకు కొంటాం
- మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడి

మంచిర్యాల,మే28: తమ ప్రభుత్వం రైతన్నల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు. చివరి ధాన్యం గింజ వరకు ధాన్యం కొనుగోళ్లు చేస్తామని పేర్కొన్నారు. గురువారం చెన్నూరు మండలం బావురావుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈసారి పంట దిగుబడి ఎక్కువగా వచ్చిందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ధాన్యం కొనుగోళ్ల పక్రియ కొనసాగుతుందని వివరించారు.పెద్దపల్లిలో మూడు గోడౌన్స్ అలాట్‌మెంట్ చేశామని మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు.

## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు..

**కేంద్రానికి సిఫార్సు చేసిన కొలీజియం**



న్యూఢిల్లీ మే 28 సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తుల నియామకానికి రంగం సిద్ధం అయింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు కొలీజియం కసరత్తు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం, నలుగురు సీనియర్ హైకోర్టు న్యాయమూర్తులను, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి

మిగతా 2వ పేజిలో..



## ఎట్టకేలకు సిద్దరామయ్య రాజీనామా

- గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందచేత
- అధిష్టానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు ప్రకటన
- జాతీయ రాజకీయాలకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి

హైదరాబాద్,మే 28 కర్నాటకానికి తెరపడింది. గతకొంతకాలంగా ఊహాగానాలతో సాగిన రాజకీయాలు మలుపు తిరిగాయి. కర్నాటకలో సిద్దరామయ్య జమానా ముగిసింది. ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వ

మిగతా 2వ పేజిలో..




## రెండురోజుల్లో రుతుపవనాల ఆగమనం

హైదరాబాద్,మే 28 తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ ఓ చల్లని కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతు పవనాలు చురుగ్గా కదులుతూ రెండు రోజుల్లో రాష్ట్రంలోకి ప్రవేశించను న్నాయని వెల్లడించింది. ఈ రుతు పవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడటమే కాకుండా, రాగల మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా విస్తరించడానికి ముందు రాబోయే రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే

మిగతా 2వ పేజిలో..



## ధాన్యం కొనుగోళ్లపై విపక్షాల రాద్ధాంతం

- కావాలనే యాగీచేస్తున్న పలువురు నేతలు
- రికార్డు స్థాయిలో 75 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు
- ధాన్యం కొరుగోళ్లు సజావుగా సాగుతున్నాయన్న ఉత్తమ్

2వ పేజిలో..

## తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

- మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదు
- తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ సమర్థవంతమైన నేత
- ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు రాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీక
- కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆరే!
- విగ్రహం ఏర్పాటులో విమర్శలకు తావులేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ

హైదరాబాద్,మే 28 హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రివనం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. కాంగ్రెస్ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏమిటని చాలా మంది విమర్శిస్తున్నారని.. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా నేను భయపడను, వెనక్కి తగ్గను అని స్పష్టం చేశారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదని, అది అందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. జాతీయ స్థాయిలో ఇందిరా గాంధీ పి.వి. నరసింహారావు వంటి నాయకులను అందిస్తే, తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ కూడా అదే స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేశారని కొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో మాజీ సీఎం కేసీఆర్‌పై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించారు. నాడు ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ గానీ, లేదా ఇతర నేతలు గానీ ఈ స్థాయికి వచ్చేవాళ్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీ రామారావు అని, ఆయన నీడన బతికి ఈరోజు ఆయన గురించే తక్కువ చేసి మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఎన్టీఆర్ పేరు చెప్పుకుని రాజకీయం చేస్తూ, ఆయన విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకించడం లేదా తక్కువ చేయడం వారి నకిలీ ఆలోచనలకు నిదర్శనమని రేవంత్ ఎద్దేవా చేశారు.సంక్షేమ పథకాల విషయంలో ఎన్టీఆర్ దార్శనికతను రేవంత్ రెడ్డి ఆకాశానికెత్తారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే నేటి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పునాది అని ఆయన గర్వంగా ప్రకటించారు. పేదలకు గూడు కల్పించాలనే ఎన్టీఆర్ సంకల్పాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతలను రాజకీయాలకు పరిచయం చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని, ఆ వారసత్వాన్ని తాము గౌరవిస్తామని తెలిపారు.కాంగ్రెస్ వేదికలపై ఎన్టీఆర్ నామాన్ని జపించడంపై వస్తున్న రాజకీయ విమర్శలను రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు. రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ ఒక వ్యవస్థ అని, ఆయన విగ్రహం అమీర్‌పేట వంటి ప్రాంతంలో ఉండటం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎన్టీఆర్ వేసిన పునాదులను ఎవరూ విస్మరించలేరని, అలాంటి మహానుభావుడికి నివాళి అర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. మైత్రివనం వద్ద జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం కేవలం ఒక విగ్రహావిష్కరణలా కాకుండా, రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యానికి వేదికగా మారింది. ఒకవైపు ఎన్టీఆర్ అభిమానులను ఆకట్టుకుంటూనే, మరోవైపు కేసీఆర్ , బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. ఈ పరిణామం తెలుగుదేశం సానుభూతిపరులను కూడా కాంగ్రెస్ వైపు ఆలోచింపజేసేలా ఉందని భావిస్తున్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ఎన్టీఆర్ అమలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న నిరుపేదలకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను చేశాం. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్? మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని తెలిపారు. మాట ఇస్తే కాంగ్రెస్ నిలబెట్టుకుందనడానికి ఇదే నిదర్శనని వెల్లడించారు. ఎన్టీఆర్‌ను ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదని సూచించారు. పేదల గుండెల్లో

మిగతా 2వ పేజిలో..



## ఉక్రెయిన్‌తో ఎడతెగని రష్యా యుద్ధం

- భారీగా సైనిక సంపదను కోల్పోయిన రష్యా
- 5లక్షల మంది సైన్యం మరణించినట్లు వార్తలు

హైదరాబాద్,మే 28 రష్యా-ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా కొనసాగుతోన్న యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో కొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2022 నుంచి జరుగుతోన్న ఈ ఘర్షణల్లో రష్యాకు సైనిక పరంగా భారీ నష్టం వాటిల్లినట్లు కనిపిస్తోంది. ఈ పోరులో 5 లక్షల మంది మాస్కో సైనికులు ప్రాణాలు కోల్పోయారని బ్రిటన్ నిఘా వర్గాలు అంచనావేశాయి.మరోవైపు, యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి తాము 55వేలమంది సైనికులను కోల్పోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ ఫిబ్రవరిలో వెల్లడించారు. ఇరువైపులా ప్రాణనష్టం భారీగానే ఉన్నా.. రెండు దేశాలు

మిగతా 2వ పేజిలో..

## హార్మూజ్ జలసంధి ఎవరి సొత్తు కాదు

- చర్చలు విఫలమైతే వెనక్కి తగ్గబోం • ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు

హైదరాబాద్,మే 28 ఇరాన్‌తో శాంతి చర్చలు కొనసాగిస్తున్నామని చెబుతూనే మరోవైపు అమెరికా సైనిక చర్యలకు దిగుతోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ హార్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పలు ఇరాన్ డ్రోన్లను కూల్చివేసినట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. హార్మూజ్ ప్రాంతంలో తమ సైన్యానికి ముప్పు పెరుగుతోందని, అందుకే ముందస్తు చర్యగా ఈ దాడులు చేపట్టామని అధికారులు తెలిపారు. ఇక ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు

మిగతా 2వ పేజిలో..

## పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం

- కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై మోడీ సమీక్ష



న్యూఢిల్లీ మే 28 అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణి తో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూ చించారు. సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్య వేక్షణ ద్వారా ఈ సమస్యలను అధిగమిం చాలన్నారు. ఈ విషయ ంలో కెన్-బెట్వా ప్రాజెక్టు ఓ నమూనాగా నిలవాలని చెప్పారు. కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం.. ఖర్చుల పెరుగు దలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యా లను సకాలంలో అందకుండా చేస్తున్నని

మిగతా 2వ పేజిలో..

## ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

- డబ్బా ఇళ్లు కాదు..డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది




- పొంగులేటి సవావల్‌పై కెటిఆర్ ప్రతిసవాల్

2వ పేజిలో..

### ఉక్రెయిన్‌తో ఎడతెగని

# రష్యా యుద్ధం

➢ మొదటి పేజి తరువాయి

వాస్తవ లెక్కలను వెల్లడించట్లేదనే ఆరోపణలున్నాయి. గత నాలుగేళ్లుగా డాన్‌బాస్ ప్రాంతంలోని ఉక్రెయిన్ స్థావరాలపై దాడుల కోసం రష్యా తన సైనికులను దశలవారీగా మోహరించింది. కొత్తగా చేరిన సైనికులు, జైళ్ల నుంచి నియమించుకున్నవారు ఈ ఘర్షణల్లో పాల్గొన్నారు. వారికి సరైన శిక్షణ లేకపోవడం.. యుద్ధరంగంలో భారీగా ప్రాణనష్టానికి దారితీస్తున్నట్లు కనిపిస్తోంది. మరోవైపు, అమెరికా, దాని మిత్రదేశాలు సరఫరా చేసే క్షిపణి వ్యవస్థలు, ఫిరంగి, అధునాతన డ్రోన్లను ఉక్రెయిన్ ఉపయోగిస్తోంది. కమాండ్ పోస్టులు, సైనిక సమూహాలు లక్ష్యంగా జెలెన్‌స్కీ సైన్యం దాడులు చేస్తోంది. దాంతో ఈ నష్టం మరింత పెరిగిందనే అంచనాలున్నాయి. ఈ దాడులను ఎదుర్కొనేలా రష్యా సుశిక్షితులైన సైనికులను నియమించుకోలేక పోతుందని, విధుల్లో ఉన్నవారిని కాపాడుకునేలా ఎలాంటి రక్షణకవచాలను సమీకరించలేకపోతుందని యూకే నిఘా వర్గాలు అంచనా వేశాయి. ఈ కారణాలే రష్యాను దెబ్బతీస్తున్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ఆర్మీలో యువతను చేర్చుకునేందుకు రష్యా ప్రభుత్వం వారికి పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా రక్షణశాఖతో ఒప్పందం కుదుర్చుకునే వారికి, వారి కుటుంబాలకు ఉండే రుణాల్లో 10 మిలియన్ రూబుల్స్ (సుమారు రూ.1.33కోట్లు) వరకు మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. కొత్తగా సైన్యంలో చేరాలనుకునే వారు కనీసం ఏడాది పాటు కొనసాగుతానని హామీ ఇవ్వాల్సి ఉంటుందని, ఇందుకు సంబంధించిన నిర్ణయంపై అధ్యక్షుడు పుతిన్ సంతకం చేసినట్లు వార్తలు వచ్చాయి.

## ధాన్యం కొనుగోళ్లపై విపక్షాల రాద్ధాంతం

హైదరాబాద్,మే28తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో 75 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు రాజకీయ లబ్ది కోసం ధాన్యం కొనుగోళ్లపై రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. కొనుగోలు పక్రియను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపోతే అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని మరోమారు స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని కొని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడిన పరిస్థితులపై మంత్రి అత్యవసర సమీక్ష నిర్వహించామని అన్నారు. అకాల వర్షాలకు తడిసిన 9,214 టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు నష్టం కలిగించే ఎటువంటి చర్యలనూ ప్రభుత్వం ఉపేక్షించబోదని అన్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు 66.75 లక్షల టన్నుల ధాన్యం చేరగా, అందులో 57 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులకు ఇప్పటివరకు రూ.10,097 కోట్ల చెల్లింపులు జరిగాయని, దీని ద్వారా 8.15 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని వివరించారు. కొనుగోలు చేసిన 57 లక్షల టన్నుల ధాన్యం లో 44.67 లక్షల టన్నులు దొడ్డు రకాల ధాన్యం కాగా, 12.33 లక్షల టన్నులు సన్న రకాల ధాన్యం అని మంత్రి పేర్కొన్నారు. ధాన్యాన్ని మిల్లులకు వేగంగా తరలించేం దుకు ఇసుక సరఫరా చేసే లారీలను కొనుగోలు కేంద్రాలకు మళ్లించినట్లు తెలిపారు.

## పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం

మోదీ వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 'స్వచ్ఛభారత్ మిషన్-అర్బన్ 2.0'ను కూడా సమీక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలనూ అన్వేషించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

హైదరాబాద్,మే28: సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ పాలన మాదిరే రేవంత్‌రెడ్డి పరిపాలిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు.జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకొనియాడారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది జూబ్లీహిల్స్ ప్రజల కోరిక అని అన్నారు. తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు కూడా హాజరయ్యారు.

# ఎట్టకేలకు సిద్దరామయ్య రాజీనామా

➢ మొదటి పేజి తరువాయి

మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లారు. అయితే, ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి సైతం ధ్రువీకరించారు. సీఎం రాజీనామా లేఖను తీసుకున్నామని, గవర్నర్ తిరిగొచ్చాక దీనిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. గహ్లోత్ ఈ సాయంత్రం బెంగళూరు చేరుకోనున్నారు. అనంతరం మంత్రులు డీకే శివకుమార్, పరమేశ్వరతో కలిసి సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. అధిష్ఠానం సూచనలతో సీఎం పదవికి రాజీనామా చేశా. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైదొలిగా. నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశా. దాన్ని గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ ఉంది. రాజ్యాంగబద్ధంగా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వ నిర్వహణలో నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు కృతజ్ఞతలు. 7 కోట్ల మంది కర్ణాటక ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. రాజ్యాంగమే మా ధర్మం. ప్రజలే మాకు దేవుళ్లు అని సిద్ధరామయ్య తెలిపారు. జాతీయ రాజకీయాల్లోకి రావాలని హైకమాండ్ అడిగింది. రాజ్యసభ సీటు ఆఫర్ చేసింది. కానీ, నేను సున్నితంగా తిరస్కరించా. జాతీయ స్థాయి రాజకీయాలపై నాకు ఆసక్తి లేదు. అయితే, రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదు. ప్రజలు నన్ను 5 ఏళ్ల కాలానికి ఎన్నుకున్నారు. ఇంకా రెండేళ్లు మిగిలి ఉన్నాయి. అప్పటివరకు ఎమ్మెల్యేగానే కొనసాగుతానని



స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, పదవీకాలాన్ని గుర్తుచేసుకుంటూ సిద్ధరామయ్య ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చా. మా కుటుంబంలో అంతకుముందు ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి హైకమాండ్ నన్ను ఆదరించింది. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. అలాంటిది ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా రెండేసిసార్లు సేవలందించాను. మ్యానిఫెస్టోలో ఇచ్చిన 160 హామీల్లో 158 నెరవేర్చా. మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీలు అమలు చేశాం. నాపై ప్రతిపక్షాలు వదంతులు ప్రచారం చేశాయి. కానీ, నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. పదవి కోసం, డబ్బు కోసం ఏనాడూ పాకులాడలేదని సిద్ధరామయ్య వివరించారు. ఈ క్రమంలో అధిష్టానంతో భేటీకి సిద్ధరామయ్య ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ కానున్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశానికి సంబంధించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సిద్ధరామయ్య స్థానంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయంగానే కనిపిస్తోంది. శనివారం జరిగే సీఎల్పీ సమావేశంలో కొత్త శాసనసభాపక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. ప్రమాణస్వీకార కార్యక్రమంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

### సిద్ధరామయ్యకు డికె పాదాభివందనం

కర్నాటక కాంగ్రెస్‌లో మార్పు అనివార్యమయ్యింది. సిద్ధరామయ్య తన సీఎం పదవి నుంచి తప్పుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో బెంగుళూరులో ఆసక్తికర ఘటన చోటుచేసుకున్నది. సీఎం సిద్ధరామయ్యను ఆలింగనం చేసుకున్న డిప్యూటీ సీఎం శివకుమార్ ఆ తర్వాత పాదాభివందనం చేశారు. సిద్ధరామయ్య కాళ్లను మొక్కి డీకే శివ.. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ సమయంలో ఈ ఘటన జరిగింది. గురువారం రాష్ట్ర గవర్నర్ థావర్‌చాంద్ గెహ్లాట్ అపాయింట్‌మెంట్ సిద్దరామయ్య తీసుకున్నారు. ఉదయం తన క్యాబినెట్ మిత్రులకు సీఎం సిద్ధరామయ్య అల్పాహార విందు ఏర్పాటు చేశారు. తన అధికార నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో పాటు ఆయన క్యాబినెట్ మిత్రులు కూడా బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌కు హాజరయ్యారు. శివకుమార్‌ను సీఎం సిద్ధరామయ్య హత్తుకున్న ఫోటోను సీఎంవో ఆఫీసు రిలీజ్ చేసింది. ఇక తర్వాత సిద్ధరామయ్య పాదాలను శివకుమార్ తాకారు. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఆదేశాల ప్రకారమే సీఎం సిద్ధరామయ్య తన పదవి నుంచి తప్పుకున్నారు.

## ఎకరం రూ.237 కోట్లు..

### రాయదుర్గంలో రియల్ సంచలనం

హైదరాబాద్,మే28 హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరోసారి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కేవలం ఐటీ కారిడార్‌కే పరిమితం కాకుండా, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మారుతున్న భాగ్యనగరం తన రికార్డులను తానే తిరగరాస్తోంది. తాజాగా రాయదుర్గం నాలెడ్జ్ సిటీ పరిసరాల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ నిర్వహించిన ఈ-వేలంలో భూముల ధరలు కళ్ళు చెదిరే రీతిలో పలికాయి. సర్వే నంబర్ 83/1లోని పాన్ మక్తా ప్రాంతంలో 6 ఎకరాల 29 గుంటల భూమికి నిర్వహించిన వేలంలో, ఒక ఎకరం ఏకంగా రూ.237 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గతేడాది అక్టోబర్‌లో ఇదే ప్రాంతంలో ఎకరం రూ.177 కోట్లు పలకగా, కేవలం కొద్ది నెలల వ్యవధిలోనే ఆ ధరను మించిపోయి రియల్ ఎస్టేట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ సమీపంలో ఉన్న ఈ భూమి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనది. ఐటీ కంపెనీలు, హై-రైజ్ టవర్లు, మెట్రో కనెక్టివిటీ ఉండటంతో దేశీయ , అంతర్జాతీయ డెవలపర్లు ఈ వేలంలో పోటాపోటీగా పాల్గొన్నారు. టీజీఐఐసీ నిర్ణయించిన కనీస ధర రూ.139 కోట్లు కాగా, వేలం ముగిసే సమయానికి అది దాదాపు రూ.237 కోట్లకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లోని అత్యంత ఖరీదైన ప్రాంతాలతో పోల్చినా, హైదరాబాద్‌లోని ఈ ధర ఇప్పుడు భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోనే టాప్ రేంజ్‌లో ఉంది. రాయదుర్గం ప్రాంతానికి ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. ఇక్కడి భూమి బంగారం కంటే ఎక్కువ విలువైనదిగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ప్రస్తుతం వేలం వేసిన 6 ఎకరాల స్థలం హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు ఓఆర్‌ఆర్ కు అత్యంత సమీపంలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. గతంలో కోకాపేట నియోపోలిస్ లో ఎకరం రూ.100 కోట్లు దాటినప్పుడే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ, ఇప్పుడు రాయదుర్గం ఆ రికార్డును ఎక్కడికో తీసుకెళ్లిపోయింది. ఈ ఒక్క వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్ అగ్రరాజ్యం అమెరికాతో పోటీ పడుతోందంటూ చర్చించుకుంటున్నారు. ఏదేమైనా, ఈ రికార్డు ధర హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరోస్థాయికి తీసుకెళ్లిందనడంలో సందేహం లేదు.

## తెలంగాణకు చల్లని కబురు

అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది. అందువల్ల రుతుపవనాలు పూర్తిగా ప్రవేశించే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎండ తీవ్రత దృష్ట్యా మధ్యాహ్నం వేళల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు..

సిఫార్సు చేసింది. ఈ జాబితాలో పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్ దేవ, జమ్మూ కశ్మీర్ లడఖ్ సీజే జస్టిస్ అరుణ్ పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వి. మోహన ఉన్నారు. సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు అత్యంత కీలకమని కొలీజియం తన సిఫార్సులో పేర్కొంది. కొలీజియం పంపిన ఈ జాబితాను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలించి, కేబినెట్ ఆమోదం కోసం పంపుతుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయగానే ఈ నియామకాలు ఖరారవుతాయి. ఆ తర్వాత నూతన న్యాయమూర్తులుగా వీరు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరిగి, కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉంది.

## బక్రీద్ ప్రార్థనల్లో పాల్గొన్న కోమటిరెడ్డి

నల్గొండ,మే28:బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అల్లా పట్ల ఉన్న అపారమైన విశ్వాసాన్ని, త్యాగనిరతిని చాటిచెప్పే గొప్ప పండుగ ఇదని వ్యాఖ్యానించారు. నల్గొండ పట్టణంలోని మునుగోడు రోడ్డు ఈద్గాలో ముస్లిం సోదరులను కలిసి మాట్లాడారు. బక్రీద్ కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదని... ఇది మానవాళికి ఒక గొప్ప జీవన సందేశమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజకీయాలకు అతీతంగా కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 'భారత్ జోడో' యాత్ర చేపట్టారని ప్రస్తావించారు.

# హర్మూజ్ జలసంధి ఎవరి సొత్తు కాదు

➢ మొదటి పేజి తరువాయి

చేశారు. చర్చలు విఫలమైతే తాము వెనక్కి తగ్గబోమని, అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి దించి పని పూర్తిచేస్తామంటూ హెచ్చరించారు. అమెరికాలో మధ్యంతర ఎన్నికలు ఉన్నాయని ఇరాన్ భావిస్తోందని, కానీ తాను ఎన్నికలను పట్టించుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. "ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు. అది కేవలం అమెరికా కోసమే కాదు. ప్రపంచ భద్రత కోసం చేస్తున్న పని అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ నాయకత్వం అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోందని, కానీ ఇప్పటివరకు సరైన పురోగతి కనిపించలేదన్నారు. "ఇప్పటివరకు మేము సంతృప్తిగా లేం. కానీ చివరికి అవుతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. హర్మూజ్ జలసంధిపై కూడా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాంతం అంతర్జాతీయ జలమార్గమని, దీనిని ఏ దేశం నియంత్రించలేదని అన్నారు. "హర్మూజ్ అందరికీ తెరిచి ఉంటుంది. మేము పర్యవేక్షిస్తాం కానీ దానిపై ఎవరికీ పూర్తి నియంత్రణ ఉండదు" అని తెలిపారు. ఇదే అంశం ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో భాగమని వెల్లడించారు. అంతేకాదు ఒమన్‌కు కూడా ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ చర్చల్లో ఒమన్ జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. "ప్రపంచంలోని మిగతా దేశాల్లాగే ఒమన్ కూడా ప్రవర్తించాలి. లేకపోతే మేం చర్యలు తీసుకోవాల్సి వస్తుంది" అని ఘాటుగా స్పందించారు. ఇదిలా ఉంటే, ఇరాన్ ప్రభుత్వ మీడియా ఓ సంచలన కథనాన్ని ప్రసారం చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య తాత్కాలిక అవగాహన ఒప్పందం కుదిరిందని, యుద్ధ పరిస్థితులను తగ్గించే దిశగా రెండు దేశాలు ముందడుగు వేసాయని పేర్కొంది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా తన నౌకాదళ దిగ్బంధాన్ని ఎత్తివేయాలని, గల్ఫ్ ప్రాంతం నుంచి సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలని కథనంలో పేర్కొన్నారు. అలాగే హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలు 30 రోజుల్లో సాధారణ స్థితికి చేరుకుంటాయని ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకల పర్యవేక్షణను ఇరాన్, ఒమన్ సమన్వయంతో నిర్వహిస్తాయని కూడా పేర్కొంది. అయితే ఈ వార్తలను అమెరికా వైట్ హౌస్ పూర్తిగా ఖండించింది. "ఇరాన్ ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మీడియా ప్రచారం చేస్తున్న కథనాలు పూర్తిగా అబద్ధాలు. వారు విడుదల చేశామంటున్న అవగాహన ఒప్పందం పూర్తిగా కల్పితం అని వైట్ హౌస్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇరాన్ మీడియా కథనాలను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేసింది. మరోవైపు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ అంశంపై స్పందించారు. అమెరికా ఇప్పటికీ దౌత్య మార్గానికే ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. "దౌత్య చర్చలే ఎప్పుడూ మొదటి ఎంపిక. ఒప్పందం కుదిరే అవకాశం ఉంటే మేము సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. ఇటీవల కొన్ని చర్చల్లో పురోగతి కనిపించిందని, రాబోయే గంటలు, రోజుల్లో పరిస్థితి మరింత స్పష్టమవుతుందని తెలిపారు. అయితే చర్చలు విఫలమైతే అమెరికాకు ఇతర ప్రత్యామ్నాయాలు కూడా ఉన్నాయని రూబియో హెచ్చరించారు. అమెరికా భద్రతా ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అయినప్పటికీ యుద్ధం కంటే చర్చల ద్వారానే పరిష్కారం కోరుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం హర్మూజ్ జలసంధి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలక మార్గంగా ఉంది. పర్షియన్ గల్ఫ్ నుంచి ప్రపంచ దేశాలకు వెళ్లే భారీ స్థాయి ముడి చమురు, సహజ వాయువు రవాణా ఈ మార్గం ద్వారానే జరుగుతోంది. దీంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగితే అంతర్జాతీయ చమురు ధరలపై తక్షణ ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్, అమెరికా మధ్య కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు పశ్చిమాసియాలో మరింత అస్థిరతకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు చర్చలు, మరోవైపు సైనిక హెచ్చరికలు కొనసాగుతుండటంతో ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## మందమర్రిలో బక్రీద్ పండుగ వేడుకలు



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 28/ అక్షరం న్యూస్ –:

బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం మందమర్రి మార్కెట్ లోని ఆస్ర (మాస్జిద్ )ఈద్దుగా వద్ద ముస్లిం సోదరులు ప్రతేక ప్రార్ధనలు చేసి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్బంగా ఇమాము, అజాం అలీ మాట్లాతు ఈ పండుగ సమాజంలో ప్రేమ, శాంతి, మహమ్మద్ ప్రవక్త భోధించినారు. ఆ అల్లా సమస్త మానవులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫక్రుల్ హుదా, ఎండి కబీరుద్దీన్, హాఫీజుద్దీన్, ఖాసీం అజారుద్దీన్, చాంద్ పాషా, సర్వర్, మజారుద్దీన్, నజీమ్, హనీఫ్, బబ్లు ముస్లిం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర సమితి సభ్యునిగా బియ్యాల ఉపేందర్

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 28/అక్షరం న్యూస్ –:



తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర సమితి సభ్యుడు గా బియ్యాల ఉపేందర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బియ్యాల ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజానాట్యం మండలి ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలు చేపడతామని, ప్రజల్లో చైతన్యం పెంపొందించే కార్యక్రమాలతో పాటు సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ యూనియన్లకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈసందర్భంగా నా నియామకానికి సహకరించిన ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## విభాగాల సమన్వయంతోనే సంస్థ ప్రగతి సాధ్యం

- మందమర్రి ఏరియా జీ.ఎం ఎన్. రాధాకృష్ణ.



మంచిర్యాల జిల్లా/మందమర్రి/మే 28/ అక్షరం న్యూస్ –:

సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవడానికి అన్ని విభాగాలు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పర్సనల్ (సిబ్బంది), అకౌంట్స్, మరియు సివిల్ విభాగాల అధికారులతో ఆయన ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల వారీగా జరుగుతున్న పనులు, సాధించిన పురోగతిపై జీ.ఎం క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సింగరేణి ప్రగతిలో ప్రతి విభాగం ఒక కీలకమైనదని, అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి మందమర్రి ఏరియాను అగ్రగామిగా నిలపాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఏ.జి.ఎం, ఆర్ వి ఎస్ ఆర్ కే ప్రసాద్, డి.జి.ఎం పర్సనల్ సి.హెచ్.అశోక్, డి జి ఎం ఐ ఈ డి కిరణ్ కుమార్, సివిల్ ఎస్.ఈ శ్రీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, అన్ని గనుల సంక్షేమ అధికారులు, సివిల్ అధికారులు, అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్.టి రామారావు జయంతి వేడుకలు

- ఎన్టీ రామారావు సినీ మధుర గీతాలను ఆలపించిన వనపర్తి గాయకులు

వనపర్తి పట్టణం అక్షరం ప్రతినిధి మే 28:

వనపర్తి పట్టణ కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో కళాకారుల ఐక్యవేదిక వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ ఎన్ టి రామారావు 103 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఆయన సినీ జీవితంలో ఎన్నో కష్టాలు ఒడిదుడుకులను ఎదుర్కొని సైకిల్ పై పాలు అమ్ముకునే స్థాయి నుండి మహానటుడిగా ఎదిగిన చరిత్ర ఆయనది. సినీ పరిశ్రమలో సాంఘిక, జానపద, పౌరాణిక పాత్రలో నటించి ఔరా అనిపించాడు హిందువులు ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, ఎలా ఉంటారో తెలియదు కానీ ఎన్టీ రామారావు వేసిన ఆ పాత్రలు (శ్రీరాముడు, శ్రీకృష్ణుడు) మాత్రం తెలుగు ప్రజలకు ఎన్టీ రామారావే దేవుడు అన్నంతగా అ పాత్రలో జీవించాడు. తెలుగు ప్రజల జీవన విధానాన్ని మార్చే విధంగా ఎన్నో మంచి చిత్రాలు తీసి ఆయన చిత్రాల ద్వారా ప్రజలను చైతన్య పరచారు. భక్తి సినిమాలు, అభ్యుదయ సినిమానులు తీసి తెలుగు రాష్ట్రాల్లో ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. ఇలా ఆయన గురించి చెప్పాలంటే ఒక గ్రంథమే అవుతుంది. ఇలాంటి గొప్ప కళాకారులను (మహనీయులను) స్మరించుకోవడం తెలుగు ప్రజలపై ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు. కార్యక్రమంలో వనపర్తి కళాకారులు (గాయకులు) పాల్గొని ఎన్టీ రామారావు సినిమాలోని ఎన్నో మధురమైన పాటలను పాడి శ్రోతలను అలరించారు రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలను ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో





కార్యనిర్వాహకులు నందిమల్ల రాములు (గాయకులు), డి రవిప్రసాద్ (జర్నలిస్టు ఓ గాయకులు), గంధం రాజు (హెల్త్ అసిస్టెంట్ ఓ గాయకులు), గంధం రవి మరియు గెస్ట్ గా విచ్చేసిన ఆర్ఎమ్ఓ రవిశంకర్ (గాయకులు), ఎస్ రవిప్రసాద్ గౌడ్ టీచర్ ఓ గాయకులు, హెచ్ గోవింద్ టీచర్ ఓ గాయకులు, వెంకట్ టీచర్ ఓ గాయకులు, నందిమల్ల సాంబయ్య, ఎం సంజీవ్, డీఎస్పీ నాయకులు భీముడు, సూర్య ప్రకాష్, డి గట్టయ్య, బి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ3 ఏరియా సర్వే అధికారిగా ఎండి అఫ్సర్ పాషా బాధ్యతల స్వీకారం





రామగిరి( పెద్దపల్లి జిల్లా )మే 28 అక్షరం న్యూస్:

సింగరేణి ఆర్జీ3 ఏరియా (ఆర్జీ3 మరియు అడ్రియాలా ప్రాజెక్ట్స్ ఏరియా) సర్వే అధికారిగా ఎండి అఫ్సర్ పాషా గురువారం ముస్లింల పవిత్ర బక్రీద్ పండుగ రోజున బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఈ పదవిలో పనిచేసిన డి. జనార్ధన రెడ్డి ఏప్రిల్ నెలాఖరులో పదవీ విరమణ పొందగా, అనంతరం 28 రోజుల పాటు ఓసీ-1 సర్వే అధికారి కె. ఫణీంద్ర అదనపు ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు నిర్వహించారు.జీడీకే-10ఏ ఇంక్లైన్ గని, ఓసీ-1లో విస్తృత అనుభవం కలిగిన అఫ్సర్ పాషా ప్రస్తుతం బెల్లంపల్లి ఏరియా సర్వే అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నెల 15న జారీ అయిన బదిలీ ఉత్తర్వుల మేరకు ఆయనను ఆర్జీ3 ఏరియాకు బదిలీ చేశారు.ఇప్పటికే ఆర్జీ3 ప్రాంతంలో పనిచేసిన అనుభవం ఉండటంతో సిబ్బందికి సుపరిచితులైన శ్రీ అఫ్సర్ పాషా కి ఆర్జీ3 సిబ్బంది, అధికారులు హృదయపూర్వక స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## బక్రీద్ పండుగ త్యాగం, ప్రేమ, సోదరభావానికి ప్రతీక బిఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం శారద నగర్, రామగుండం ఫ్లోరింక్లైన్ ఈద్గా లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ త్యాగం, ప్రేమ, సోదరభావానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.రామగుండం నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొంటూ.. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, కాలనీల అభివృద్ధి వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రాష్ట్రంలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

- ఆర్మీ, సింగరేణిలో సేవలు చేసిన షాజీ పాల్ సేవాభావం అభినందనీయం
- మాజీ జెడ్పిటిసి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి



రామగిరి, పెద్దపల్లి జిల్లా । మే 28 । అక్షరం న్యూస్

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఆర్జీ-3 ఏరియా ఓసీ-2లో ఈపీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ షాజీ పాల్ తన పుట్టినరోజు సందర్భంగా గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో ఓ నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షాజీ పాల్ మాట్లాడుతూ, జీవితంలో మనం పొందినదానిలో కొంతైనా సమాజానికి తిరిగి ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తన పుట్టినరోజును సేవా కార్యక్రమంతో జరుపుకోవడం ఆనందంగా ఉందని, పేదవారికి సహాయం చేసే అవకాశం కల్పించిన లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, షాజీ పాల్ గతంలో ఆర్మీలో దేశ సేవ చేసి, అనంతరం సింగరేణిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం గర్వకారణమన్నారు. ఈ నెలలో సింగరేణి ఉద్యోగం నుంచి విరమణ పొందుతున్న సందర్భంలో కూడా సమాజ సేవను మరవకుండా, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ మర్రి శరణ్య గారి ద్వారా పేద కుటుంబానికి సహాయం చేయడం అభినందనీయమని తెలిపారు. సేవాభావం కలిగిన వ్యక్తులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ఎలెక్టెడ్ ప్రెసిడెంట్ డా. శరణ్య యాదవ్, జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు, పెద్దపల్లి క్లబ్ ప్రధాన కార్యదర్శి మీసాల సత్యనారాయణ, క్లబ్ నూతన సభ్యురాలు పట్నం వసుంధర, వార్డు సభ్యురాలు చిట్టెంపెల్లి భాగ్యలక్ష్మి కొట్టే స్వామి తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోదావరిఖని బస్‌స్టేషన్‌లో ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని బస్‌స్టేషన్‌లో ఎన్టీపీసీ రామగుండం సంస్థ టీజీఎస్‌ఆర్టీసీ సహకారంతో గురువారం మొక్కలు నాటడం మరియు స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించింది.పర్యావరణ పరిరక్షణ, ప్రజా ప్రదేశాల పరిశుభ్రత లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ఉద్యోగులు, టీజీఎస్‌ఆర్టీసీ ప్రతినిధులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. బస్‌స్టేషన్ పరిసరాల్లో పలు మొక్కలను నాటి వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు.అలాగే బస్‌స్టేషన్ పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించి చెత్తను తొలగించారు. ప్రజలకు పరిశుభ్రత, వ్యక్తిగత హైజీన్, చెత్త నిర్వహణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎన్టీపీసీ అధికారులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజంలో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. టీజీఎస్‌ఆర్టీసీ ప్రతినిధులు కూడా కార్యక్రమాన్ని అభినందిస్తూ ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.కార్యక్రమంలో ఎన్టీపీసీ రామగుండం అధికారులు శ్రీనివాస్ వెంకటేశ్వరరావు శాంభవి టీజీఎస్‌ఆర్టీసీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## "ముందడుగు" అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ వేల్ఫేర్ యూనియన్ అవిర్భావం...



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఉమ్మడి జిల్లాలో ప్రాముఖ్యతను సంతరించుకున్న రామగుండం ప్రాజేక్టులోని "అంగన్ వాడీ" బడుల్లో సేవలు అందిస్తున్న అంగన్ వాడి టీచర్ల, హెల్పర్ సంక్షేమం కోసం...విధి నిర్వహణలో ఏర్పడే సమస్యల శాంతియుత పరిష్కారం కోసం...ఐక్యమత్యమే మహబలంగా...నూతనంగా"ముందడుగు" (అంగన్ వాడీ టీచర్స్ ఽ హెల్పర్స్ వేల్ఫేర్ యూనియన్) ఆవిర్భవించింది.ఈ మేరకు గురువారం ముఖ్య బాధ్యుల సమావేశంలో ఈ యూనియన్ ఏర్పాటు చేశారు. కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు...గౌరవ అధ్యక్షుడిగా... రామగుండం ఎమ్మేల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ముఖ్య సలహదారులుగా...రామగుండం మేయర్ మహంకాళీ స్వామికన్వీనర్లు...రాకం శారద, సింగంశేట్టి రజిత, కొట్టూరి నర్మద, అలుగువెల్లి శైలజ, కరివేదొర్ సబిత, తాడూరి మహేశ్వరి, చీపెల్లి అంజనా దేవి, దబ్బేట విజయకో కన్వీనర్గా... గుండు అనిత, పూసాల పద్మ, గడ్డం వాణి ఎన్నికయ్యారు.

## వ్యాల్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో బక్రీద్ సందర్భంగా ఆటో కార్మికులకు నిత్యవసర సరుకుల పంపిణీ...



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

: గోదావరిఖని పట్టణ చౌరస్తా అడ్డా-2 ఆటో కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో 40 మంది ముస్లిం ఆటో డ్రైవర్లకు బక్రీద్ సందర్భంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించినట్లు పార్టీ సీనియర్ నాయకుడు జాహెద్ పాషా వెల్లడించారు. అనంతరం ఆటో యూనియన్ అడ్డా-2 అధ్యక్షులు అన్ను భాయ్ కుమారుని ఉన్నత చదువుల కోసం వీ హెచ్ ఆర్ ఫౌండేషన్ తరపున పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు జాహెద్ పాషా మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కేసీఆర్ ధ్యేయమని... ఆ ఉద్దేశంతోనే ఏ పండుగ వచ్చినా కూడా సంబంధిత సామాజిక వర్గానికి చేయూత అందించడమే వీ హెచ్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే పండుగపూట ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపేందుకే నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాలలో సంతోషాన్ని చూసేందుకే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పండుగ పూట నిత్యవసరకులు అందించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డికి ఆటో కార్మిక సేవా సమితి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆటో కార్మిక సేవా సమితి అధ్యక్షుడు కడార్ల శ్రీధర్, పొలాడి శ్రీనివాసరావు బూరుగు వంశీకృష్ణ, నారమళ్ళ రమేష్, జక్కుల ప్రేమ్ కుమార్, కొండ సురేష్, నూతి రాజ్ కుమార్, అస్లాం, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని బాబర్ సలీం పాషా నివాసానికి వచ్చిన రాష్ట్ర కార్మిక మంత్రి



జ్యోతినగర్ ఎన్టీపీసీ మే 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ లో కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారంబక్రీద్ పండుగ సందర్భంగా ఎన్టిపిసి లోని ఐఎన్టియుసి జాతీయ నాయకులు, సెంట్రల్ ఎన్ బి సి మెంబర్ బాబర్ సలీం పాషా ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం పలికిన ఐఎన్టియుసి నాయకులు బాబర్ సలీం పాషా పూలమాలవేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి మల్లికార్జున్, మధు, యూనియన్ జిల్లా నాయకులు భూమల్ల చందర్, దేవేందర్ రెడ్డి, పల్లెర్ల జగన్, తిరుపతి రెడ్డి, కుమారస్వామి, శంకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు నిల్వలపై సీబీఐ విచారణ చేపట్టాలి

- **టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి సంస్థలో బొగ్గు నిల్వలపై యజమాన్యం చెబుతున్న తప్పుడు లెక్కల పైన సిబిఐ విచారణ జరపాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి డిమాండ్ చేశారు. గురువారం రామగుండం రీజియన్ లోని పలు బొగ్గు గనుల పైన ఉన్న బొగ్గు నిల్వలను టీబీజీకేఎస్ బృందం పరిశీలించింది. యాజమాన్యం ప్రకటించిన విధంగా బొగ్గు నిల్వలు లేవని, కోల్ డంపింగ్ యార్డ్ ఖాళీగా కనబడుతున్నాయని వెల్లడించారు. రామగుండం ఓసిపి 5వ గనిలో అత్యధికంగా బొగ్గు విలువలు ఉన్నాయని యాజమాన్యం పేర్కొన్నది. వాటిని సందర్శించడానికి మాత్రం అనుమతించలేదని, సుమారు మూడున్నర లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని అధికారులు పేర్కొంటున్నారు , వాస్తవంగా బొగ్గు నిల్వలు 40 వేల టన్నులకు నుంచి లేవని పేర్కొన్నారు .బొగ్గు నిల్వచేసే ప్రాంతాలలో షేల్ బొగ్గు, బండలు, కాలిపోయిన బొగ్గు బూడిద వ్యర్థాలు ఎక్కువగా దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. రామగుండం బొగ్గు నిల్వలు లేవని తమ పరిశీలనలోనూ అందిన సమాచారం ప్రకారం తెలుస్తుందని వెల్లడించారు. బొగ్గు నిలువల తనిఖీ కోసం టీబీజీకేఎస్ బృందాన్ని అనుమతించకపోవడం అంటేనే బొగ్గు నిలువలు లేవని అంగీకరించడం అని ఆయన పేర్కొన్నారు రామగుండం డివిజన్ వన్ లో బొగ్గు నిలువలు పేరుకుపోయినట్లయితే బొగ్గు రవాణా ఎందుకు తగ్గుతున్నదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



రామగుండం డివిజన్ వన్ బొగ్గు ఉత్పత్తిలో సింహభాగం ఓసిపి 5వ గనిదే, అలాంటప్పుడు బొగ్గు రవాణా ఎందుకు జరగటం లేదని, ఇది అనేక అనుమానాలకు కారణమని కూడా వెల్లడించారు. ఆయన వెంట టీబీజీకేఎస్ కేంద్ర నాయకులు పోలాడి శ్రీనివాసరావు, ఆర్ జీవన్ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్ తదితరులు ఉన్నారు.

# తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు



- **వర్షానికి తడిసిన 10 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లుకు తరలింపు**

- **కదిలిన అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు**

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్ /మే -28(అక్షరం న్యూస్ )

తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని అధికార యంత్రాంగం భరోసా ఇస్తుంది. అకాల వర్షాలకు తడిసిన వెంటనే ధాన్యం రైస్ మిల్లుకు తరలించి రైతాంగానికి భరోసా ఇచ్చింది.

జిల్లాలో అకాల వర్షం కురిసి ముస్తాబాద్ మండలం పోతుగల్ లోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచనతో ఐకేపీ, పౌర సరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రానికి చేరుకొని దాదాపు 10 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని వెంటనే నామాపూర్ గ్రామంలోని బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ కు తరలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసి భరోసా కల్పించారు.

జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా



సూచనలు చేస్తున్నామని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## ముస్తాబాద్ లో కొనసాగుతున్న వివోఏ ల సమ్మె..



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -28(అక్షరం న్యూస్ )

ఉద్యోగ భద్రత కనీస వేతనాలు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని గ్రామీణ అభివృద్ధి సంస్థ చర్చిలో పనిచేస్తున్న వివోఏ ల సమ్మె ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల సమైక్య ఆవరణలో సమ్మె గురువారం ఏడవ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో ఏళ్లుగా పనిచేస్తున్న ప్రభుత్వం తమ సేవలకు తగిన ప్రతిఫలం అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం మా సమస్యలను పరిష్కారం చేసేవరకు సమ్మెను కొనసాగిస్తాం అన్నారు

వి ఓ ఏ లకు కనీసం వేతనం రు.20,000 వేలు

.సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ ఆర్ పాలసీ అమలు,అర్హత కలిగిన వి ఓ ఏ లను సీసీ లుగా పదోన్నతి, సాధారణ,ఆరోగ్య భీమా సౌకర్యం రు 20లక్షలు,

.ట్యాబ్, నెట్ సౌకర్యం,

58 జి .ఒ . ను సవరణ తదితర డిమాండ్లు

అన్ని ప్రభుత్వం తీర్చాలని కోరారు ఈ కార్యక్రమం లో సుధారాణి,రవి, శోభ,మంజుల,లక్ష్మీబాయి సరిత,రేణుక,త్రివేణి,సరస్వతి, కవిత,మండల వి ఒ ఏ లు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధితో పేదలకు మేలు:

- **యెల్ల బాల్ రెడ్డి**




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -28(అక్షరం న్యూస్ )

సీఎం సహాయనిధి ద్వారా పేదలు, వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారికి మేలు జరుగుతుందని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి అన్నారు.గురువారం ముస్తాబాద్ మండల కేంద్రంలోనీ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి ఆధ్వర్యంలో నలుగురు లబ్దిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలసి పంపిణీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పక్క ప్రణాళికతో సీఎంఆర్ఎఫ్ నిధులను పేద మధ్యతరగతి వాళ్లకు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది అన్నారుప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడంతో పాటు, అత్యవసర సమయాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తుంది అని పేర్కొన్నారు. ప్రతి నిరుపేదకు ఆసరాగా నిలవాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లక్ష్యమని అన్నారుఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆత్మ కమిటీ చేర్మెన్ కొండం రాజిరెడ్డి,పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు అన్నం శ్రీధర్, మిడిదొడ్డి భాను,రంజాని నరేష్,తలారి నర్సయ్య శీల ప్రశాంత్,గోవర్ధన్ నాయక్ మామిడ్ల అంజయ్య పుల్లూరి రవి బందారి సాయి తదితరులు పాల్గొన్నారు

## బైక్ ఢీకొట్టిన లారీ

- **లిఫ్ట్ అడిగి వెళ్లడమే శాపమైంది.. లారీ రూపంలో వచ్చిన మృత్యువు!లి**





మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే29(అక్షరం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలానికి చెందిన ఈసం సులోచన, తన కూతురితో కలిసి ములుగులో జరిగిన ఓ ఫంక్షన్‌కు హాజరయ్యారు. తిరిగి వస్తున్న క్రమంలో, ములుగులో దిగి.. ప్రయాణం కోసం ద్విచక్ర వాహనంపై లిఫ్ట్ అడిగి బయలుదేరారు. అయితే, మార్గమధ్యలో నల్లబెల్లి వద్దకు చేరుకోగానే.. వెనుక నుంచి వచ్చిన లారీ వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సులోచనకు తీవ్ర గాయాలవ్వగా, ఆమె కూతురికి స్వల్ప గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొద్దిసేపటి క్రితమే సులోచన మృతి చెందారు.మృతి చెందిన వ్యక్తి వట్టం సుదర్శన్ చెల్లెలు. ప్రస్తుతం నర్సంపేట్ కొత్త హాస్పిటల్ ఉన్నది వాళ్ళ బంధువులకు తెలియజేయగలరు

## ఘనంగా ఖానాపురం గ్రామంలో మాజీ సీఎం నందమూరి తారక రామారావు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 వైరా) అక్షరం న్యూస్)

ఖానాపురం గ్రామం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్ అనంతరం మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పార్టీ స్థాపించి ఆనతికాలములోని ముఖ్యమంత్రిగా పేద ప్రజల కోసం ఎన్నో మహోన్నతమైన పథకాలు.అందించిన ఘనత నందమూరి తారక రామారావు ని అన్నారు. సముద్రం చూడటానికి ఎంతో గొప్పగా ఉంటుందని కానీ దాని నీరు తాగటానికి ఉపయోగపడదని. అలాగే ఆరోజు కూడా ఒక జాతీయ పార్టీ ప్రజల అవసరాలకు తీర్చడానికి పనికిరానిదిగా ఉన్నప్పుడు. పార్టీని స్థాపించి ప్రజల గుండెలలో జరగని ముద్ర వేసుకున్న నాయకుడే . నందమూరి తారక రామారావు . ఏ ఆశయాలతో ఆయన ప్రజల కోసం పనిచేశారో అలాగే ఆయన ఆశయాలు కనుగుణంగా నాయకుడు పని చేయాలని అప్పుడే నాయకునిగా గుర్తింపు ఉంటుంది అన్నారు.

## ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ ను సన్మానించిన మసీద్ కమిటీ యూత్ అధ్యక్షుడు..

- **షేక్ మొహమ్మద్ రిజ్వాన్...**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 వైరా (అక్షరం న్యూస్)

బక్రీద్ పండుగను పురస్కరించుకొని అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా మసీద్ కమిటీ యూత్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ రిజ్వాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయకులు శాలువాతు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరుల సౌకర్యార్థం ఇప్పటికే రెండు ఎకరాల ఈదుగా స్థలాన్ని కేటాయించామని, అలాగే త్వరలో అసంపూర్తిగా ఉన్న షాదిఖాన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాలతి రామదాసు నాయక్ యూత్ అధ్యక్షుడు మహమ్మద్ రిజ్వాను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ఏఎంసీ చైర్మన్ బోళ్ల గంగారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, డాక్టర్ కాప మురళి కృష్ణ, పొదిలి హరినాథ్, పాలేటి నరసింహారావు, పమ్మి అశోక్, పొదిలి హరినాథ్, వీరంశెట్టి సీతారాములు, ముస్లిం కమిటీ యూత్ సభ్యులు, షేక్ సలీం, షేక్ లైక్ ఉద్దీన్, సలీం, ఉస్మాన్, నజీమ్, పటాన్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



## హమాలీ కార్మికుల సంక్షేమం పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

- **హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు బైరగోని బాలయ్య**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 28 : హమాలి కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు బైరగోని బాలయ్య విమర్శించారు

జిల్లా కేంద్రంలో ఈనెల 30న జరిగే హమాలి కార్మికుల రాష్ట్ర మహాసభ ను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని ఐకేపీ సెంటర్లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ఉద్యమాలు నిర్వహించే ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర 4వ మహాసభ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి నేటి వరకు అనేక ప్రజా ఉద్యమాలకు పురిటిగడ్డ అయినటువంటి జనగామ పట్టణంలో ఈనెల 30న జరగనుండడం ఎంతో గర్వ కారణం అన్నారు రాష్ట్ర నలుమూలల నుండి అనేకమంది ప్రతినిధులు హాజరవుతున్నారని ఈ మహాసభ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు రెక్కాడితే గాని డొక్కాడని కష్టజీవులు హమాలీ కార్మికులు అన్నారు ప్రభుత్వాలు మారినా వీరి బ్రతుకులు మారడం లేదు అధిక బరువులు మోయడం వల్ల శరీరంలో సత్తువ తగ్గి యుక్త వయసులోనే అనారోగ్యానికి గురై పనిచేయలేని పరిస్థితి వస్తున్నది అని పేర్కొన్నారు పని ప్రదేశాలలో ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు కాళ్లు చేతులు విరిగి మంచాలకే పరిమితమై జీవచ్ఛవాలుగా మారిన కుటుంబాలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయి అన్నారు,

రాష్ట్రవ్యాప్తంగా హమాలి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర 4వ మహాసభ చర్చించనున్నది అని తెలిపారు హమాలి కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించాలిని డిమాండ్ చేశారు, ప్రతి హమాలి కార్మికుడికి 6000 పెన్షన్ 60 సంవత్సరాల దాటి వృద్ధాప్యంలో ఉన్న కార్మికులకు సామాజిక భద్రత చట్టం ద్వారా నెలకు 9000 రూపాయలు ఇవ్వాలి అని కోరారు,ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్రేసియా చెల్లించాలి ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి, డిమాండ్లు సాధించుకునేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభవేదిక కానుంది అని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు షాడా వేంకటేయ్య, ద్యావర రమేష్,వెంకట్ నర్సు, పరుశు రాములు,యాదగిరి, దశరథ,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జననమే ఒక చరిత్ర .. మాజీ ఎంపీ నామ

- **సినీ, రాజకీయ రంగాల్లో చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ .. మాజీ ఎంపీ నామ**
- **ఎన్టీఆర్ కు కేంద్రం భారతరత్న ప్రకటించాలి... మాజీ ఎంపీ నామ**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 (అక్షరం న్యూస్)

ఎన్టీఆర్ జననమే ఒక చరిత్ర అని బీఆర్ఎస్

మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గురువారం నాడు ఖమ్మం నగరం లోని లకారం ట్యాంక్ బండ్ నందు ఉన్న 54 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళ్లు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాల్లో చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని ఆయన సేవలను స్మరించుకుంటున్నట్లు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ వ్యక్తిత్వం, సినీ మరియు రాజకీయ రంగాల్లో ఆయన సాధించిన ఘనతలు భావితరాలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తున్నాయని నామ తెలిపారు. తెలుగు చలనచిత్ర రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలు, రాష్ట్ర ప్రజల కోసం చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజకీయ నాయకుడిగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూనే విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఎన్టీఆర్ తన హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. పటేల్--పట్వారీ వ్యవస్థ రద్దు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, రూ.2 కిలో బియ్యం, జనతా వస్త్రాల పంపిణీ, పేదలకు గృహ నిర్మాణాలు వంటి కార్యక్రమాలు సామాజిక న్యాయానికి నిదర్శనంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ పథకాలు పేదలకు ఆర్థికంగా, సామాజికంగా ఎంతో భరోసా కల్పించాయన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించడం తెలుగు ప్రజల చిరకాల కోరిక అని నామ పేర్కొన్నారు. ఆయన దేశానికి, తెలుగు జాతికి చేసిన సేవలను గుర్తించి భారతరత్న పురస్కారం ప్రకటించాలని తాను 17వ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు కోసం ఆనాడు పార్లమెంటరీ పార్టీ నేతగా ఉండి 15వ లోక్‌సభలో తాను చేసిన పోరాటం అలాగే ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల సహకారం, అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో పాటు నాటి లోక్‌సభ స్పీకర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి పార్లమెంట్ ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు జరిగిందన్నారు. ఎన్టీఆర్ మరణించిన 17 సంవత్సరాల తర్వాత 2013 తాను తాను ఎంపీ గా ఉన్న సమయంలో ఆ విగ్రహం ఏర్పాటులో భాగస్వామ్యం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా ఖమ్మంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 54 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతకు ఇది నిజమైన నివాళిగా నిలిచిందని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు కార్యక్రమాల్లో కూడా తాను భాగస్వామ్యం అయినట్లు తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఆయా ప్రాంతాల్లో విగ్రహాల ఏర్పాటుకు కృషి చేసినట్లు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కేసీఆర్ కూడా తన హయాంలో ఎన్టీఆర్ లా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, బొల్లం మల్లయ్య యాదవ్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బచ్చు విజయ్ కుమార్, ఆర్జేసీ కృష్ణ తో పాటు పలు మండలాల నుండి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## త్యాగానికి ప్రతీక బక్రీద్

- **మండలంలో ఘనంగా ఈద్- ఉల్ -అధా వేడుకలు**



చిగురుమామిడి/మే 28, అక్షరం న్యూస్

చిగురు మామిడి మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం ఇందుర్తి, ఉల్లంపల్లి, కొండాపూర్, చిగురుమామిడి, ముది మాణిక్యం, ముల్కనూర్, బొమ్మనపల్లి, రేకొండ తదితర గ్రామాల్లో ఈద్-ఉల్-ఆధా బక్రీద్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని మేజర్ గ్రామమైన ఇందుర్తిలో బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈద్ వాజీబ్ నమాజును ఆరు ఎక్కువ తక్బీర్లతో వాజీబ్ నమాజును ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఆచరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు దుఆ చేశారు.హజ్రత్ ఇబ్రహీం అలైహి సలాం, హజ్రత్ ఇస్మాయిల్ అలైహి సలాం ల త్యాగాల ఫలితమే బక్రీద్ పండుగని , వారు నడిచిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని అల్లాహ్ మెప్పు పొందాలని మతగురువులు సందేశం ఇచ్చారు. బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నటువంటి ముస్లిం సోదరులందరికీ పలువురు రాజకీయ నేతలు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.నమాజు అనంతరం ఈద్ ముబారక్ అంటూ ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు పరస్పరం ఒకరినొకరు తెలియజేసుకున్న సంతోషం తో జరుపుకున్నారు. కొంతమంది ముస్లిం సోదరులు హిందూ సోదరులను ఇంటికి పిలిపించుకొని వారికి పండుగ విందును ఇచ్చారు.స్వార్థం వీడి ప్రేమను పంచాలని భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్యం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ సమాజంలో ఎదుటి వారి బాధలను ఆకలిని ఇబ్బందులను తెలుసుకొని వాటిని తీర్చే క్రమంలో సహాయం చేయడానికి ముందుండాలని మనుషులంతా ఒక్కటేనని మానవత్వం మన అభిమతమని జీవన ప్రమాణాలు కొనసాగించాలని సందేశమిస్తూ షాదుల్లా పండుగ నమాజును చదివించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు రఫిక్, ప్రధాన కార్యదర్శి ఎండి. ఉస్మాన్ పాష, డైరెక్టర్ లు,వార్డు సభ్యులు ఉమ్మర్,మాజీ వార్డు సభ్యులు షేక్ సిరాజ్ పాషా,ఎండి జావిద్, ఖాసీం ,నవాబ్, ఇక్బాల్ , మార్బుల్,అప్సర్, అమిన్ పాషా, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు..

- కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసిన
- తెలుగు దేశం పార్టీ మండల నాయకులు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 తల్లాడ ( అక్షరం న్యూస్)

తల్లాడ మండల కేంద్రంలోని కల్లూరు రోడ్డు లో టీడిపి దిమ్మె వద్ద మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 103 వ జన్మదిన వేడుకలు తల్లాడ మండల టీడిపి నాయకులు ఘనంగా జరిపారు.కేక్ కట్ చేసి ఎన్టీఆర్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా టీడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సినిమా రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ సరికొత్త ప్రభంజన సృష్టించి తెలుగు జాతి ఖ్యాతి ని ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత నేత అని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం కోసం రూ ,, 2 కే కిలో బియ్యం , జనతా వస్త్రాలు, పక్క గృహాల వంటి విప్లవాత్మకమైన చారిత్రాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు అని అన్నారు.

### ఖమ్మం మహానాడు కి వెళ్ళిన టీడీపీ మండల నాయకులు..

తల్లాడ లో ఎన్టీఆర్ జన్మదినం కేక్ కట్ చేసి అనంతరం ఖమ్మం లో జరిగే టీడీపీ మహానాడు కార్యక్రమం కి సప్తపది ఫంక్షన్ హాల్ లో ఆంధ్ర నుంచి జరిగే మహా నాడు లైవ్ కార్యక్రమం కి తల్లాడ మండల టీడిపి నాయకులు వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షుడు సరికొండ.శ్రీనివాస రాజు, మాజీ వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు, టీడిపి మండల నాయకులు రావూరి రవి ప్రసాద్, కూచిపూడి. వేంకటేశ్వర రావు,సురేష్ బాబు, పట్టణ అధ్యక్షుడు మొక్క క్రిష్ణర్జున్, నున్నా.శ్రీను, నారపోగు. ప్రసాద్, కంపాటి .రవి, నర్వనేని శంకర్రావు, తేలపుట్ట. వేంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాపా రామారావు,నాయకులు ధగ్గుల. శ్రీనివాస రెడ్డి, రాము,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించినవైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 వైరా (అక్షరం న్యూస్)



సూర్యాపేట జిల్లా గోపాలపురం లో కాల్వ. నరసింహారావు శశికళ దంపతుల కుమార్తె కుమారుడు ఓణీలు- పంచెకట్టు వేడుకలో పాల్గొన్న వైరా మున్సిపాలిటీ తొలి వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు చిన్నారులను అక్షింతలేసి ఆశీర్వదించారు. ఆంధ్ర టిడిపి లీడర్ ఆకుల ప్రసాద్, ముళ్ళపాటి శ్రీనివాసరావు, ముళ్ళపాటి కుమార్, పిఆర్ టి యు వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, ముళ్ళపాటి సంతోష్, ముళ్ళపాటి సాహిత్. తదితరులు ఉన్నారు.

## ప్రజలకు అండగా నేనున్నా అని హక్కును చేర్చుకుంటున్న వైరా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 వైరా ( అక్షరం న్యూస్)

ఏ సమస్య వచ్చినా ముందుగా వచ్చే నాయకుడు మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు అన్నారు.గురువారం వైరా మున్సిపాలిటీ పరిధిలో గల పలు ప్రాంతాల్లో పిచ్చికుక్క సంపసాల స్వాతిక కొండపల్లి నాగ మానస తేజస్విని అను చిన్నారులను కరిసింది ఈ విషయ తెలుసుకున్న వైరా మున్సిపల్ తొలి వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు దగ్గరుండి వారిని గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకొచ్చి డ్రెస్సింగ్ చేయించి అనంతరం 108 కి ఫోన్ చేసి పిలిపించి దగ్గరుండి 108 ఎక్కించి, ఖమ్మం తరలించారు.

# మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం...

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం..
- గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, మౌళిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..
- ఎస్సీ కాలనీల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయింపు..
- ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 (అక్షరం న్యూస్)

మధిర నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఆలయ పునర్నిర్మాణ పనులకు వరుసగా శంకుస్థాపనలు చేశారు.ముందుగా ఎర్రుపాలెం మండలం గోసవీడు గ్రామంలో" 2 కోట్ల 80 లక్షలతో గోసవీడు నుండి రామకృష్ణాపురం వరకునిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 35 లక్షలతో గోసవీడు ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 2 కోట్లతో రామన్నపాలెం నుండి కట్లేరు చెరువు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఇనగాలి గ్రామంలో 6 కోట్ల 75 లక్షలతో ఇనగాలి నుండి సైదెల్లిపురం వరకు, 3 కోట్ల 75 లక్షలతో ఇనగాలి నుండి సిద్ధినేని గూడెం వరకు నిర్మించనున్న బిటీ రోడ్డు నిర్మాణ పనులకు, 31 లక్షలతో ఇనగాలి ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ములుగుమాడు గ్రామంలో కోటి 29 లక్షలతో చేపట్టిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు, ములుగుమాడు నుండి నాగవరప్పాడు వరకు 3 కోట్ల 75 లక్షలతో,ములుగుమాడు నుండి సైదెల్లిపురం వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ములుగుమాడు ఎస్సీ కాలనీలో 63లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తక్కెలపాడు గ్రామంలో4 కోట్ల 50 లక్షలతో తక్కెళ్ళపాడు నుండి మధిర ఆర్ అండ్ బి రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 69 లక్షలతో తక్కెల పాడు ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.పెద్ద గోపవరం గ్రామంలో 132/33 కేవీ ఎర్రుపాలెం సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, జమలాపురం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ప్రజలకు



ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి అత్యుత్తమ మౌళిక సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిధుల కొరత లేకుండా పనులు వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ప్రధాన రహదారులతో పాటు మారుమూల గ్రామాల అనుసంధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, మౌళిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టడం జరిగిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందనీ, సబ్‌స్టేషన్ల ఏర్పాటుతో స్థానిక రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి అంతర్జాతీయ రూపురేఖలు..

- మంత్రి పొంగులేటి ఆదేశాలతో రూపుదిద్దుకుంటున్న సమగ్ర మాస్టర్ ప్లాన్..
- చారిత్రక క్షేత్రంలో వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 (అక్షరం న్యూస్)

నేలకొండపల్లి : నేలకొండపల్లి బౌద్ధ మహాస్తూపాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ క్షేత్రం అభివృద్ధి కోసం రూ. 2.50 కోట్ల నిధులు మంజూరైన సంగతి తెలిసిందే. అయితే ఈ నిధులతో పాటు ఈ చారిత్రక క్షేత్రానికి అంతర్జాతీయ స్థాయి హంగులు అద్దేందుకు ఇంకా ఎంత వ్యయం అవుతుంది, ఎలాంటి పనులు చేపట్టాలనే అంశాలపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించిన నేపథ్యంలో గురువారం వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం ఇక్కడ క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది.



### డి.పి.ఆర్ రూపకల్పన కోసం ఉన్నత స్థాయి బృందం..

తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాటి, బుద్ధవనం ప్రాజెక్ట్ మెంటార్ సి.ఆంజనేయ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతాధికారులు, పురావస్తు నిపుణుల బృందం నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని విస్తృతంగా పరిశీలించింది. మంజూరైన రూ. 2.50 కోట్ల నిధుల వినియోగంతో పాటు, భవిష్యత్ నిధుల అంచనాలు, ల్యాండ్ స్కేపింగ్, పర్యాటక హంగుల రూపకల్పనపై నిపుణుల బృందం క్షేత్రస్థాయిలోనే సుదీర్ఘంగా సమీక్షించింది.



### ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ సర్వే..

మాస్టర్ ప్లాన్‌లో భాగంగా, కేవలం ఉపరితల తవ్వకాలకే పరిమితం కాకుండా ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ జియోఫిజికల్ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. దీనిద్వారా భూగర్భంలో దాగివున్న చారిత్రక అవశేషాలను శాస్త్రీయంగా వెలికితీసి రక్షించనున్నారు. అలాగే, పర్యాటక వసతుల విస్తరణ కోసం సుమారు నాలుగు ఎకరాల భూమిని సేకరించాలని తీర్మానించారు.

### ఆధునిక పర్యాటక వసతులు..

ఇక్కడ పర్యాటకుల కోసం చరిత్రను ప్రతిబింబించే త్రీడీ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, ఆడియో-విజువల్ గ్యాలరీలు, ఓపెన్ ఎయిర్ అంఫీ థియేటర్, అంతర్జాతీయ స్థాయి వాకింగ్ మార్గాలు, లైటింగ్ వంటి మౌలిక వసతులను ఈ నివేదికలో చేర్చనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు, పూర్తి వ్యయ అంచనాలతో కూడిన ఈ 'సమగ్ర నివేదిక' ను రాబోయే రెండు నెలల్లో ప్రభుత్వానికి సమర్పిస్తామని వారసత్వ శాఖ డైరెక్టర్ వెల్లడించారు.

## ఉచిత ఆన్లైన్ విద్యను సద్వినియోగం చేసుకోండి .. మాజీ ఎంపీ నామ

### లక్ష్యంతో చదివి రాణించండి యువతకు మాజీ ఎంపీ నామ పిలుపు




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 (అక్షరం న్యూస్)

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో »»RAKESH REDDY E-CLASSES APPµµను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ అందించాలనే లక్ష్యంతో చక్రవర్తి రూపొందించిన ఈ యాప్‌కు ఎనుగుల రాకేష్ రెడ్డి ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమన్నారు. నిపుణుల బోధనతో ఇంటి



నుంచే మొబైల్ ద్వారా క్లాసులు వినే అవకాశం ఉందన్నారు. తక్కువ ఖర్చుతో పోటీ పరీక్షలకు సిద్ధమవ్వొచ్చని, యువత క్రమశిక్షణతో చదివి లక్ష్యాలు సాధించాలని సూచించారు. బిట్స్ పిలానీ యూనివర్సిటీ నుంచి విద్యాభ్యాసం పూర్తి చేసిన రాకేష్ రెడ్డి మంచి ఉద్యోగావకాశాలను వదులుకొని స్వగ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. ప్రతి ఒక్కరి వద్ద ఉన్న మొబైల్‌ను సద్వినియోగం చేసుకొని ఈ

యాప్ ద్వారా ఉచిత ఆన్‌లైన్ విద్యను పొందాలని, పోటీ పరీక్షల్లో రాణించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, బొల్లం మల్లయ్య యాదవ్, ఆర్జెసి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్, నాయకులు పగడాల నాగరాజు, నాగండ్ల కోటేశ్వరరావు, లకావత్ గిరిబాబు, మోరంపొడి ప్రసాదరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, మాటేటి కిరణ్, రేగళ్ల కృష్ణ

# మహిళా సంఘాల భవనానికి రూ.10 లక్షలు మంజూరు

•సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం.



యాదాద్రి భువనగిరి జిల్లా /యాదగిరిగుట్ట /అక్షరం న్యూస్ : మే 28 : పెదబావి గ్రామ మహిళా సంఘాల కోసం రూ.10 లక్షల వ్యయంతో నూతన భవన నిర్మాణాన్ని మంజూరు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల సేవాదళ్ అధ్యక్షుడు జల్తార్ రాజు ఆధ్వర్యంలో మహిళా సంఘాల నాయకులు కలిసి సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# ఆత్మకూరు మండల కేంద్రంలో ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా /యాదగిరిగుట్ట /అక్షరం న్యూస్ : మే 28 :

ఆత్మకూరు ఎం మండలం, మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి పద్మా రెడ్డి ఆధ్వర్యంలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నటసారబౌమరుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని చౌరస్తా దగ్గర విగ్రహానికి భారీ ఎత్తున నివాళు లర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నటసార్రభౌమరుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నూటమూడవ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించామని ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజలకు రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని ఆకలితో అల్లాడుతుంటే రెండు రూపాయల కిలో బియ్యాన్ని పథకాన్ని తీసుకువచ్చిన ఘనత ఎన్టీ రామారావు దక్కిందని అన్నారు విద్యా వైద్య రోడ్లు బస్టాండ్లు ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు నెలకొల్పిన నాయకుడు ఎన్టీ రామారావు ఎన్టీ రామారావు పేదలకు రేషన్తోపాటు బట్టలు విద్యార్థులకు స్కూళ్లలో నిరుపేదలకు ఉచిత పాఠ్యపుస్తకాలతో సహా బట్టల పంపిణీ చేశారని అన్నారు. ఎన్టీ రామారావు ప్రతి ఒక్క మనిషి గుండెల్లో నిలిచిపోతారని తెలుగోడి చాటి చెప్పిన ఘనత ఎన్టీ రామారావు ఎన్టీ రామారావు తెలివిని తీసుకువచ్చింది పటేల్ పట్వారి వ్యవస్థను మాండలిక వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ఎన్టీ రామారావు అని బొబ్బిలి పద్మా రెడ్డి అన్నారు, ఈ కార్యక్రమంలో, ఆత్మకూరు ఎం మండలం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సామ కృష్ణారెడ్డి, బత్తిని ఆగయ్య గౌడ్, మల్ల నరసయ్య గౌడ్, ఎలగందుల మల్లయ్య, అన్ని మండల పార్టీ అధ్యక్షులు ముఖ్యఅతిథిగా, ఆలేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రేగు బాలా నరసయ్య, తదితరులు పాల్గొన్నారు...

# రైతు కష్టాన్ని పట్టించుకోరా వడ్ల కొనుగోలుపై బీఆర్ఎస్ ఫైర్



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట /అక్షరం న్యూస్ : మే 28 :యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ ఐకెపి సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం బీఆర్ఎస్ నేతలు కే.వెంకటయ్య, చంద్రశేఖర్ పరిశీలించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని వారు మండిపడ్డారు. అకాల వర్షాల ముప్పు పొంచి ఉన్నందున, ధాన్యం తడిసిపోకముందే తక్షణమే సేకరించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

# మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట /అక్షరం న్యూస్ : మే 28 :యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన గొట్టే వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. గురువారం రోజున మృతురాలి దశ దిన కర్మ నిమిత్తం కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బీర్ల ఐలన్న గారి సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల అనిత ఐలన్న సహకారంతో 50 కిలోల బియ్యంను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

# రైతాంగ సమస్యలపై నందిపాడులో ఆందోళన

- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన ఎస్కేఎం, ఏఐయుకేఎస్ నాయకులు.
- స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు గిట్టుబాటు ధర ప్రకటించాలని డిమాండ్.
- రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతోందని నాయకుల ఆగ్రహం.
- ధరలు సవరించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరిక.





భద్రాద్రి కొత్తగూడెం/ అశ్వారావుపేట /, మే 28 / అక్షరం న్యూస్ -:

ఎస్కేఎం పిలుపుమేరకు గురువారం అశ్వారావుపేట మండలం నందిపాడు గ్రామంలో ఎస్కేఎం, ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఎస్కేఎం జాతీయ నాయకులు కిచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రైతు పంటల మద్దతు ధరలు శాస్త్రీయంగా నిర్ణయించలేదని విమర్శించారు. ఈ ధరల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు న్యాయం జరిగే విధంగా మద్దతు ధరలను వెంటనే సవరించి, స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా గిట్టుబాటు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో రైతాంగ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్కేఎం జిల్లా నాయకులు కల్లూరు కిషోర్, ముద్దా బిక్షం, పోతుగంటి లక్ష్మణ్, టీయూసీఐ నాయకులు, పార్టీ నాయకులు, పీవైఎల్ నాయకులు కే. రామకృష్ణ, పీఓడబ్ల్యూ నాయకురాలు కే. పద్మ, స్థానిక నాయకులు శ్రీరాములు, కారం ధర్మల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపల్లి మండలంలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మే 28: మండలంలో ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను ఘనంగా జరు పుకున్నారు.మండల కేంద్రంతో పాటు మండలంలోని ఖిలాషాపూర్, కంచనపల్లి, ఫతేషాపూర్ గ్రామాలలో ఈద్గాల వద్ద మ స్లింలు ప్రత్యేక ప్రార్థనలతో కూడిన నవాజ్ చేశారు. మండల కేంద్రంలో మత గురువు నూరి రిజ్వాన్ ఆహ్మద్ ఖురాన్ లో ని సూక్తులు, ప్రవచనాలను చదివి వినిపించడంతో పాటు త్యాగానికి ప్రతీక బక్రీద్ అని కొనియాడారు. అనంతరం ఒకరికొకరు అలాయ్.. బాలయ్ తీసుకుంటూ బక్రీద్ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి, రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్ యాదవ్ తదితరులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో మదీనా మజీద్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె బషీరుద్దీన్, మహ్మద్ రఫీ, మహ్మద్ బాషుమియా, ఇబ్రహీం పాష, దస్తగిరి, నవాబ్, ఆఫ్జల్, నబీ, సుభాన్, హజ్మత్, సర్వర్ మియా, అన్వర్, షబ్బీర్, ఉస్మాన్, యాకుబ్ పాష, యూసఫ్, అక్రమ పాష తదితరులు పాల్గొన్నారు.



# రూ.1.50కోట్లతో చింతల చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు

- చెరువును మరింత ఆధునీకరించి, సుందరంగా తీర్చిదిద్దుతాం.
- ప్రాంత ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా ప్రణాళికలు.
- చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం/చుంచుపల్లి / మే 28 / అక్షరం న్యూస్ -: చుంచుపల్లి మండల, విద్యానగర్ పంచాయతీ పరిధిలోని చింతల చెరువు చుట్టూ రూ.1.50కోట్లతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి జరుగుతోందని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వానికి పంపి అనుమతులు మంజూరు చేయించడం జరిగిందని, నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం ఆయన చింతల చెరువును క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతల చెరువును మరింత ఆధునీకరించి, అద్భుతంగా సుందరీకరిస్తామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. స్థానికులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి, సర్పంచి శాంతి శ్రీ, భాగం నాగమణి, మాధవరావు, తాటి కృష్ణవేణి, ఏపూరి కృష్ణమూర్తి, కె రామారావు, కృష్ణ, నర్సింహారావు, సురేష్, గంగయ్య, భద్రం, ప్రసాద్, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ సిఎం ఇంటిపై ఈడీ దాడులను ఖండిస్తూ నిరసన



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 28: సిపిఎంపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. కేరళ మాజీ సీఎం పినరై విజయన్ ఇంటిపై ఈడీ అధికారుల దాడులను ఖం డిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం నాయకులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే సిపిఎంపై కక్ష సాధించే దోరణిని బీజేపి ప్రభుత్వం మానుకోని ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కడారి ఐలయ్య, పొదల లవకుమార్, పులిగిల్ల రాజు, వెంకటయ్య, లావణ్య, లలిత, మణెమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూముల కేటాయింపు

•మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 (అక్షరం న్యూస్)

తెలంగాణలోని ఇల్లేని నిరుపేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టబోతున్నామని గృహనిర్మాణ,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు.సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజహరుద్దీన్‌తో కలిసి ఆయన బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ ప్రగతి, పంపిణీ కార్యాచరణపై కీలక వివరాలు వెల్లడించారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన సాగుతోందని మంత్రి పొంగులేటి తెలిపారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయింది.జూన్ చివరి నాటికి మరో లక్ష ఇళ్లను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం.ఈ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వైభవంగా ప్రారంభిస్తాం”అని మంత్రి స్పష్టం చేశారు.హైదరాబాద్ నగర పరిధిలో తొలిదశలో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, స్థల కొరత కారణంగా ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో 18 వేల ఇళ్లను మంజూరు చేసినట్లు మంత్రి వివరించారు. ఇళ్ల స్థలాల ఎంపిక కోసం ఇప్పటికే క్షేత్రస్థాయిలో 13 ప్రాంతాలను పరిశీలించామని చెప్పారు.పేదలకు ఇచ్చే ఇళు కేవలం నివాసయోగ్యంగానే కాకుండా,వారి జీవనోపాధికి అనుగుణంగా ఉండే విలువైన ప్రభుత్వ భూముల్లోనే నిర్మించి ఇస్తామన్నారు.పేదల ఆలోచనలు, సూచనలూకు అనుగుణంగానే ఇందిరమ్మ ఇళ్ల డిజైన్ ఉంటుందని మంత్రి తెలిపారు.లబ్ధిదారులైన మహిళలకు ఆర్థిక భారం పడకుండా,ఒక్క రూపాయి కూడా ఫీజు తీసుకోకుండా పూర్తిగా ఉచితంగా మహిళల పేరుమీదనే ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా తీవ్ర విమర్శలు గుప్పించారు.గత పాలకులు నియోజకవర్గానికి కనీసం 10 ఇళ్లు కూడా నిర్మించలేకపోయారని ఎద్దేవా చేశారు.కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి విడతలోనే ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లను కేటాయించామని, రెండో విడతలో మరో 2 వేల ఇళ్లను మంజూరు చేయబోతున్నామని మంత్రి వెల్లడించారు

# అశ్వారావుపేటలో ఘోరం





- 30 ఏళ్లుగా సాగుచేస్తున్న గిరిజన రైతుపై ప్రాణాంతక దాడి.
- ఆస్పత్రిలో ఉండగానే పంట దహనం.

భద్రాద్రి కొత్తగూడెం/ అశ్వారావుపేట / మే28 / అక్షరం న్యూస్ -: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం తొగ్గూడెం గ్రామంలో గిరిజన రైతు కుర్సం రాజుపై గత వారం దుండగులు మారణాయుధాలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగానే నిన్న రాత్రి ఆయన సాగుచేస్తున్న పంట భూమిని గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది.

### 10 ఎకరాల భూమిపై వివాదం

బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తొగ్గూడెం గ్రామ శివారులోని సర్వే నంబర్ 631/47లో 5 ఎకరాలు, సర్వే నంబర్ 631/48లో మరో 5 ఎకరాలు కలిపి మొత్తం 10 ఎకరాల భూమిని కుర్సం రాజు కుటుంబం గత 30 సంవత్సరాలుగా సాగుచేస్తోంది. ఈ భూమిపైనే కొంతకాలంగా వివాదం కొనసాగుతున్నట్లు సమాచారం.

### కత్తులు, గొడ్డళ్లతో దాడి...

భూమిపై కన్నేసిన కొందరు వ్యక్తులు రాజు పొలం వద్ద ఒంటరిగా ఉన్న సమయంలో కత్తులు, గొడ్డళ్లు వంటి ప్రాణాంతక ఆయుధాలతో ఒక్కసారిగా దాడికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ దాడిలో కుర్సం రాజు తీవ్రంగా గాయపడటంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు.

### పూర్తిగా దగ్ధమైన పంట...

దాడి ఘటన మరవక ముందే నిన్న రాత్రి పొలంలోని పంటకు నిప్పంటించడంతో మొత్తం పంట బూడిదైపోయింది. చేతికొచ్చిన పంట పూర్తిగా దగ్ధం కావడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూసింది. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

### ప్రాణహాని బెదిరింపులు...

దుండగులు ముఠాగా వచ్చి "చంపేస్తాం" అంటూ బెదిరించారని బాధిత కుటుంబం వాపోతోంది. గత 30 ఏళ్లుగా తామే ఈ భూమిని సాగుచేస్తున్నామని, అయినప్పటికీ తమపై వరుస దాడులు జరుగుతున్నాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

### న్యాయం చేయాలని డిమాండ్...


ఈ ఘటనపై అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధిత కుటుంబం తెలిపింది. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని గిరిజన సంఘాలు, రైతు సంఘాలు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి, పంట నష్టానికి తగిన పరిహారం అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## కట్కూరు అమ్మవారి జాతరలో పాల్గొన్న రసమయి బాలకిషన్



రాజన్న సిరిసిల్ల /ఇల్లంతకుంట /మే 28/ అక్షరం న్యూస్ :- మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రేణుక ఎల్లమ్మ జాతర సందర్భంగా కట్కూరు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువాతో సన్మానం చేసి ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఏడాది నిర్వహించే అమ్మవారి జాతరలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకుంటారని రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇటువంటి జాతరలు ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. జాతరకు పరిసర గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు సిద్ధం వేణు, పల్లె నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి, చింతపెల్లి వేణు రావు, మోహన్ రావు, దోమటి అజయ్, కర్ల వంశీ, చెరుకుపల్లి రాజిరెడ్డి, ఉడుతల వెంకన్న, తూటీ పర్శురాం, గొట్టిపర్తి పర్శురాం, బి. విప్లవ్, గుండేటి ప్రశాంత్, శశి, స్వామి, శ్రీనివాస్, నాగరాజు, ప్రశాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లిలో విషాదం పొగ ఊపిరాడక వృద్ధుడి మృతి



రాజన్న సిరిసిల్ల /ఇల్లంతకుంట /మే 28/అక్షరం న్యూస్ :- తాళ్లపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పొలం కొయ్యలకు పెట్టిన మంట కారణంగా వ్యాపించిన పొగను శ్వాసించి ఎలుక నారాయణ అనే వృద్ధుడు ప్రాణాలు కోల్పోయాడు . స్థానికుల సమాచారం ప్రకారం, పొలంలో ఉన్న కొయ్యలకు మంట పెట్టగా ఆ మంట నుండి వచ్చిన దట్టమైన పొగ సమీప ప్రాంతాలకు వ్యాపించింది. అదే సమయంలో అక్కడ ఉన్న తాళ్లపల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు పొగను ఎక్కువగా పీల్చడంతో ఊపిరాడక అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన గ్రామస్థులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే మృతి చెందదాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ధీశాలి ఎన్టీఆర్.





- రూ. 2 కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు వంటి పథకాలు చారిత్రాత్మకం.
- ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- మేయర్ మూడ్ గణేష్.
- పాతకోతగూడెంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 28 / అక్షరం న్యూస్ -: సినిమా, రాజకీయ రంగాల్లో తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ధీశాలి ఎన్టీఆర్ అని, ఆయన ప్రవేశపెట్టిన రూ. 2 కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు వంటి పథకాలు చారిత్రాత్మకమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు గురువారం పాతకొత్తగూడెంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ కలిసి అక్కడ ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడని కొనియాడారు. నాడు ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తుచేశారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లుగా భావించి పనిచేసిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, రామారావు, భవానీప్రసాద్, సాంబిరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద వర్గాల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

- తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి.
- సినిమా, రాజకీయ రంగాల్లో ఆయన సృష్టించిన ప్రభంజనం అనన్యం.
- ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలి.



- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం / మే 28/ అక్షరం న్యూస్ -: పేదలు, బడుగు బలహీన వర్గాల గుండెల్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) చిరస్మరణీయుడుగా నిలిచారని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా గురువారం నియోజకవర్గ కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సినిమా, రాజకీయ రంగాల్లో ఆయన సృష్టించిన ప్రభంజనం అనన్యమని, చలనచిత్ర పరిశ్రమలోనూ, రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. రూపాయికి కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాల వంటి విప్లవాత్మక పథకాలతో పేదల సంక్షేమానికి ఆయన ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు, సమాజ శ్రేయస్సుకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నివాళులర్పించినవారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి తదితరులు వున్నారు.

# ఘనంగా సాగిన తెలుగుదేశం మహానాడు వేడుకలు





-పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బి.సంజయ్ కుమార్.

మంచిర్యాల జిల్లా / మందమర్రి / మే 28/అక్షరం న్యూస్

తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకొని నిర్వహించే మహానాడు 27,28 జరిగిన వర్చ్యువల్.. మహానాడు విజయవంతం అయింది. బుధవారం, గురువారం రెండు రోజుల పాటు మందమర్రి పట్టణంలోని కమ్యూనిటీ హాల్ లో మహానాయకుడు ఎన్టీఆర్ 103వ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. మొదటగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తరువాత మహానాడు ను వీక్షించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ టిడిపి కన్వీనర్ సంజయ్ మాట్లాడుతూ మహానాడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పండుగని నెల్లూరులో తలపెట్టిన మహానాడు పొదుపు చర్యలో బాగంగా రాష్టం నలుమూలల నాయకులు కార్యకర్తలు వీక్షించే విధంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసాల సంపత్, పెద్దపల్లి సత్యనారాయణ, రాష్ట్ర నాయకురాలు ఎం.డి శరీఫా, రాష్ట్ర నాయకుడు వై. ఉమా మహేశ్వరరావు, అక్కపాక తిరుపతి, ఉప్పునిటీ రామకృష్ణ, తలారి రాజు, కారం రాజు, జూపాక సంధ్య, సుగుణక్క, సామ కవిత, కోలా కిషన్, కోడివారి కవిత, చిటకెల రాయలింగు, మామిడాల భాగ్య, రజిత, కలమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సేవలు మరువలేనివి. ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 28/ అక్షరం న్యూస్ -:

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సేవలు మరువలేనివని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణం ప్రగతినగర్ లో గురువారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ అధికారంలో ఉన్నప్పుడు పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, ఎన్టీఆర్ అభిమాని సంఘం నాయకులు ఉప్పు రాజు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ కూర మల్లారెడ్డి, మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, కౌన్సిలర్లు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు 'బ్రేక్‌ఫాస్ట్'





### టిఫిన్?లో దోశ, పూరీ, ఇడ్లీ, మైసూర్ బొండా, ఉప్మా...

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -28(అక్షరం న్యూస్ )

ఉదయం నిద్రలేవగానే కాలేజీకి వెళ్లాలనే హడావిడిలో చాలామంది పిల్లలు సరిగ్గా టిఫిన్ చేయకుండానే పరిగెడుతుంటారు. ముఖ్యంగా ప్రభుత్వ కళాశాలల్లో చదివే పేద విద్యార్థుల పరిస్థితి మరీ కష్టంగా ఉంటుంది. తల్లిదండ్రులు ఉదయమే పనులకు వెళ్లిపోతే కడుపు మాడ్చుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు క్లాసులో కూర్చునే పిల్లలు ఎంతోమంది ఉన్నారు. సరిగ్గా పేద విద్యార్థుల ఈ కష్టాన్ని అర్థం చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై జూన్ 12 నుంచి ఇంటర్ విద్యార్థులకు ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు

### కార్పొరేట్ కాలేజీలకు పోటీగా ప్రభుత్వ విద్య

ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పథకం మంచి ఫలితాలను ఇస్తుండటంతో, దీనిని ఇంటర్మీడియట్ స్థాయికి కూడా విస్తరించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని విద్యా రంగానికి చెందిన నిపుణులు భావిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండే ఈ సరికొత్త పౌష్టికాహార పథకం క్షేత్రస్థాయిలో అందుబాటులోకి రానుందిమెనూ ఇదేసోమవారం: చట్నీతో కూడిన వేడివేడి దోశ

మంగళవారం: సాంబార్‌తో కూడిన మిల్లెట్ (చిరుధాన్యాల) ఇడ్లీబుధవారం: మిక్స్‌డ్ వెజిటబుల్ కుర్మాలతో పూరీగురువారం: చట్నీతో మైసూర్ బోండాశుక్రవారం: చట్నీతో సాధారణ ఇడ్లీశనివారం: చట్నీ లేదా సాంబార్‌తో ఉప్మా.ఈ టిఫిన్లతో పాటు రోజు మార్చి రోజు ప్రతి విద్యార్థికి 150 మిల్లీలీటర్ల పాలు కూడా అందిస్తారుఅనేక ప్రయోజనాలు ఈ అద్భుతమైన పథకం వల్ల కేవలం ఆకలి తీరడమే కాదు ఇంకెన్నో గొప్ప ప్రయోజనాలు కూడా ఉన్నాయి. నాణ్యమైన పౌష్టికాహారం అందడం వల్ల పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుంది. కడుపు నిండా తింటే తరగతి గదిలో చెప్పే పాఠాలపై వారు పూర్తి ఏకాగ్రత సులభంగా పెట్టగలుగుతారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మధ్యలోనే కాలేజీ మానేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. విద్యార్థుల రోజువారీ హాజరు శాతం కచ్చితంగా భారీగా పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

## మొట్లపూర్ లో ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు పంపిణి

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -28(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం మోర్రాపూర్ గ్రామంలో భూక్య అనిత కి రు,24000 వేల రూపాయల విలువ గల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు ను లబ్ధిదారు భూక్య అనిత కు అందచేసారు లబ్ధిదారుల కుటుంబం వాళ్లు సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్ ఉప సర్పంచ్ రవికుమార్ ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్, జగన్ నాయక్ లు పాల్గొన్నారు



# సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలు వెల్లివిరియాలి





- త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ.
- కలిసిమెలిసి ఉంటూ మతసామరస్యాన్ని చాటాలి.
- గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలనే మైనార్టీ సోదరుల ఆలోచన ఆదర్శం.
- మైనార్టీలపై జరుగుతున్న దాడులను ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.
- అందరి శ్రేయస్సు కోరుతూ జరుపుకునే పండుగ ఇది.
- సమైక్యతతోనే దేశం మరింత ముందుకు సాగుతుంది.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

.భద్రాద్రి కొత్తగూడెం/ లక్ష్మీదేవిపల్లి / మే 28 అక్షరం న్యూస్ -: త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, సమాజంలో ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని బోడగుట్ట ఏరియాలో ఉన్న ఈద్గాను ఆయన సందర్శించి, అక్కడ జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదర కుటుంబాలను కలిసి వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలు వెల్లివిరియాలని, అందరూ సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, మైనార్టీలపై దాడులకు తెగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటివని, సమాజంలో శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని మైనార్టీ సంఘం నాయకుడు కోరడం అత్యంత అభినందనీయమని, ఇది ముస్లింల ఉదార స్వభావానికి నిదర్శనమని శ్లాఘించారు. ఈ ప్రతిపాదనను తాము పూర్తిగా స్వాగతిస్తున్నామని, ఇలాంటి ఆలోచనలు సమాజంలో మతసామరస్యాన్ని మరింత పెంపొందిస్తాయని ఆయన స్పష్టం చేశారు. పండుగ రోజున అందరి శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి, మైనార్టీ సంఘాల నాయకులు నయీమ్ ఖురేషి,,



అబ్దుల్ రబ్, అన్వార్ పాషా, యాసీన్, ఎండి యూసుఫ్, ఖమర్, ఫారూఖ్, అమీర్ ఖాద్రి, ఇస్మాయిల్, షకీల్, ఇమ్రాన్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# అసమర్ధ కాంగ్రెస్ పాలనతో రైతులకు కష్టాలు

- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి.
- 45 రోజులైనా సగం ధాన్యమే కొనుగోళ్లు..
- పట్టించుకోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు.
- నెలన్నరగా రోజులుగా మార్కెట్లోనే రైతుల పడిగాపులు.
- రైతాంగాన్ని ఆదుకోకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / మే 28/ అక్షరం న్యూస్ -:

ఆరుగాలం కష్టపడి పంట పండించిన అన్నదాతలు అసమర్థ కాంగ్రెస్ పాలనలో అష్ట కష్టాలు పడుతున్నారని పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్రస్థాయి లో ధ్వజమెత్తారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌ను బీఆర్ ఎస్ నాయకులతో కలిసి దాసరి గురువారం సందర్శించారు. మార్కెట్లో తడిసిన మొక్కజొన్న, వరి ధాన్యం కుప్పలను ఆయన పరిశీంచారు. ఈ సందర్భంగా వరి, మొక్కజొన్న అమ్ముకునేందుకు మార్కెట్లో పడిగాపులు కాస్తున్న రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. మార్కెట్ యార్డ్ లో రైతుల దుస్థితి, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలన్నరగా మార్కెట్లోనే ధాన్యం కుప్పలు ఉన్నాయని, రైతు పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తమ పంటను మార్కెట్‌కు తీసుకొచ్చి నెలన్నర కావస్తున్నా, కేవలం 50 శాతం మాత్రమే తూకం వేయడం అధికారుల నిర్లక్ష్యంనికి నిదర్శనమని ఎద్దె వా చేశారు. అకాల వర్షానికి మొక్కజొన్నలు తడిసిపోయి వాసన వస్తున్నాయని, వరి ధాన్యం కుప్ప కింద తడిసి మొలకెత్తే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్ముకోవడానికి వచ్చిన రైతులు ఇంతలా ఇబ్బంది పడుతుంటే ఈ ప్రభుత్వానికి కళ్ళు కనబడటం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యంతో బార్దాన్, సుతిలి కూడా రైతే కొనుక్కునే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వంలో రైతుకు సాగు సమయంలో యూరియా, మందు బస్తాలు ఇవ్వలేదు, పెట్టుబడి సహాయం (రైతుబంధు) అందించడంలోనూ పూర్తిగా విఫలమైంది. తీరా పంట చేతికొచ్చాక బార్దాన్ (సంచులు) రైతే కొనుక్కోవాలని, సుతిలి రైతే తెచ్చుకోవాలని, బస్తాలు కూడా రైతే నింపుకునే దుస్థితి నెలకొన్నదని మండిపడ్డారు. ప్రభుత్వ చేతగాని తనంతో కాంటాల కోసం రోజుల తరబడి ఎదురుచూస్తూ రైతులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. మిల్లర్ల తరుగు పేరిట దోపిడీ చేస్తున్నా వారిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మార్కెట్లో చిరిగిన బస్తాలు ఇచ్చి, ఒక్కో బస్తాలో 35 నుండి 39 కిలోలు మాత్రమే తూకం వేస్తూ మిల్లర్లు దయాదాక్షిణ్యాలపై రైతులను వదిలేశారని ధ్వజమెత్తారు. నిబంధనల ప్రకారం ఒక బస్తాకు 40 కిలోల 600 గ్రాములు తూకం వేయాల్సి ఉండగా, కొన్నిచోట్ల 41 కిలోల 600 గ్రాములు తూకం వేస్తూ, తరుగు పేరిట మళ్లీ కిలో కు పైగా అదనంగా గుంజుకుంటూ క్వింటాలుకు 5 నుండి 6 కిలోల వరకు రైతుకు నష్టం చేస్తున్నారని ఆరోపించారు. మిల్లర్లు తమ ట్రక్ షీట్లలో కూడా మార్పులు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నా, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. మార్కెట్ యార్డ్‌కు వచ్చిన మొక్కజొన్న, వరి ధాన్యాన్ని కాలయాపన చేయకుండా వెంటనే వేగవంతంగా కొనుగోలు చేయాలనీ, అకాల వర్షానికి తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలనీ, నిబంధనల ప్రకారం 40 కిలోల 600 గ్రాములు మాత్రమే తూకం వేసేలా చూడాలనీ, తరుగు పేరిట రైతులను దోచుకుంటున్న మిల్లర్లపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో మళ్లీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున, యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. రైతును రాజు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, నేడు రైతులను రోడ్డున పడేసి మొద్దు నిద్రపోతుందని ఏద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొనకపోతే రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతుందని దాసరి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, నాయకులు వెన్నం రవీందర్, సలేంద్ర రాములు యాదవ్, పెంచాల శ్రీధర్, రేవెల్లి స్వామి, నాంసాని సరేష్ బాబు, మేకల కుమార్ యాదవ్, ముత్యాల రాజయ్య, జుబేర్, పల్లె మధు, వైద శ్రీనివాస్, గండు రంగయ్య, లవన్ కుమార్, నుగిళ్ళ వీరేశం, బొడ్డుపల్లి రమేష్, కుక్క మనోజ్ కుమార్, రమేష్, వేణుగోపాలరావు, తీగల సదయ్య, కారుపాకల సంపత్, ధర్మపురి, నర్ల అంజయ్య, చిట్టవేన వినీత్, బి. లింగయ్య, తోటపల్లి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.రా

## ముస్తాబాద్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -28(అక్షరం న్యూస్ )

త్యాగానికి, అల్లాహ్ పట్ల భక్తికి ప్రతీకగా భావించే పవిత్ర బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) వేడుకలు ముస్తాబాద్ మండల కేంద్రం తో పాటు మండల పరిధి లోని అన్ని గ్రామాలలోఅత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు.ముస్లిం సోదరులు ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి మసీదులు, ఈద్గాలకు భారీగా తరలివెళ్లి ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారుమత గురువు బక్రీద్ ప్రాముఖ్యతను వివరించారు. తోటివారి పట్ల కరుణ, సహనం ప్రదర్శించాలనే సందేశాన్ని మత గురువులు ఈద్గాల వద్ద బోధించారుప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీ ని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు.



# చివరి గింజ వరకూ మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తాం

- వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు.
- రవాణా వాహనాలను ధాన్యం కొనుగోలుకు వినియోగించాలి.
- డిఫాల్ట్ రైస్ మిల్లులు బకాయిలు చెల్లిస్తే ధాన్యం కేటాయింపు..
- మే నెలాఖరులోగా యాసంగి కొనుగోళ్లు పూర్తి చేయాలి..
- ధాన్యం కొనుగోళ్ల పై అధికారులతో సమీక్షా సమావేశం.
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 28 / అక్షరం న్యూస్ –:

పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పెద్దపల్లి ఐడిఓసీలో నిర్వహించిన యాసంగి ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ మరియు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావుతో లతో కలిసి ధాన్యం కనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పెద్దపల్లి మండలం పెద్దకల్వల వద్ద కొనుగోలు కేంద్రాన్ని మంత్రులతో కలిసి సందర్శించి రైతులతో మాట్లాడటం జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు గత ప్రభుత్వంతో పోలిస్తే 25 నుంచి 30 శాతం అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 8 లక్షల మంది రైతులకు రూ.11 వేల కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. 15 నుంచి 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు.వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి కోతలు లేకుండా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు చేసి బాయిలర్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు. మిల్లర్లకు ఏవైనా నష్టాలు వచ్చినా ప్రభుత్వం భరిస్తుందని, రైతులకు మాత్రం నష్టం జరగనివ్వమన్నారు. రైతుల చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లులు బకాయిలు, వడ్డీలు చెల్లిస్తే తిరిగి ధాన్యం కేటాయింపులు ఇస్తామని తెలిపారు. రాబోయే 4 నుంచి 5 రోజుల పాటు ఇతర గూడ్స్ రవాణా నిలిపివేసి వాహనాలను పూర్తిగా ధాన్యం రవాణాకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సుమారు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండగా, ఎఫ్‌సీఐ కేవలం 51 లక్షల మెట్రిక్ టన్నులకే పరిమితమైందన్నారు. ఎఫ్‌సీఐ కేటాయింపులకు మించి అదనంగా 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. డిసెంబర్ 2023 తర్వాత కనీస మద్దతు ధర విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తూ రైతులకు ఇప్పటివరకు అదనంగా రూ.16,479 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం వర్షాల కారణంగా కేవలం 9 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే తడిసిందని, ఆ ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

### లిమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ

ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. అవసరమైతే అదనపు గోదాములు అద్దెకు తీసుకుంటామని చెప్పారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు సార్లు ధాన్యం కొనుగోళ్లు జరిగినప్పటికీ ఎక్కడా ఒక్క కిలో ధాన్యానికి కూడా తరుగు పేరుతో కోత విధించలేదన్నారు. జిల్లాలో ఎక్కడైనా రైతుల నుంచి ఒక్క కేజీ ధాన్యం తరుగు తీసినట్లు తెలిసినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా మిల్లర్ల చేత రైతులకు పరిహారం ఇప్పిస్తామని హెచ్చరించారు.

### పభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ

ఇతర జిల్లాల నుంచి కూడా పెద్దఎత్తున ధాన్యం పెద్దపల్లికి వస్తోందని, అందుకు అనుగుణంగా రైస్ కేటాయింపులు పెంచాలని కోరారు. రైతులను ఇబ్బంది పెట్టే మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అలాగే వర్షానికి తడిచిన, రంగు మారిన ధాన్యన్ని కొనుగోలు చేపిస్తామని అన్నారు రైతుల పక్షాన ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని తెలిపారు. బీజేపీ రైతు గోస అని రైతుల కలల్లో తిరగడం సిగ్గుచెట్టు అని అన్నారు. వడ్లు, మక్కలు కొనుగోలు చేసేదే కేంద్ర ప్రభుత్వం, కానీ మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ రాష్ట్రల్లో బీజేపీ డబల్ ఇంజన్ ప్రభుత్వం ఉండగా అక్కడి రైతులు తెలంగాణకి వచ్చి మక్కలు అమ్ముకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రతి పక్షాలు చేస్తున్న విమర్శలు సరికాదని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి గంగయ్య, సురేష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని కాలిందిని, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు

## చెన్నూరు నియోజకవర్గంలో తిరగకుండా అడ్డుకుంటాం

- ప్రజలు ఓడగొట్టి తిరస్కరించిన బుద్ధి రాలే.
- బాల్క సుమన్ వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నేతలు.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 28/ అక్షరం న్యూస్ –:

చెన్నూరు నియోజకవర్గ ప్రజలు ఓడగొట్టి తిరస్కరించిన బాల్క సుమన్ కు బుద్ధి రాలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో నిర్వహించిన టి.బి.జీ.కె.ఎస్ సమావేశంలో బాల్క సుమన్ సొంత పార్టీ నాయకులను హింసకు ప్రేరేపించేలా రెచ్చగొడుతూ, రైల్వే లైన్లు కోసేయాలని, సి అండ్ ఎం.డి, జి.ఎం కార్యాలయాలు తగలబెట్టాలని రెచ్చగొట్టేలా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి, ఎస్. సి సెల్ జిల్లా అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్, మాజీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సొతుకు సుదర్శన్, సట్ల సంతోష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజనీ లు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇలానే కేటీఆర్ సమక్షంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే 2023 ఎన్నికల్లో సుమారు 38వేల ఓట్ల తేడాతో ఓడగొట్టి ప్రజలు మీకు బుద్ధి చెప్పారన్నారు. క్యాతనపల్లి చైర్ పర్సన్ ఎన్నికల సమయంలో కూడా మంత్రి, ఎంపీల కాన్వాయ్ మీద రాళ్ల దాడి చేసి కానిస్టేబుల్ ను తీవ్రంగా గాయపరిచి ఎన్నో కుటుంబాలను మానసిక క్షోభకి గురి చేశారన్నారు. మీరేమో ఎంపీగా, ఎమ్మెల్యేగా పదవులు అనుభవించి నిన్ను నమ్మిన కార్యకర్తలను జైలుకు వెళ్లాలని రెచ్చగొడుతున్నారా? అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్నప్పటికీ మీరు మాత్రం అందరినీ వ్యక్తిగత కక్షలు పెంచుకునేలా నాయకులను ఉసిగొల్పుతున్నారనీ మండి పడ్డారు. మిలిటెంట్ దాడులకు ప్రేరేపించిన బాల్క సుమన్ మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో తిరగకుండా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెరువట్ల శ్రీనివాస్, ఎర్ర రాజు, ఎండీ పాషా, పట్టణ ఉపాధ్యక్షులు, వీరన్న, బండి శంకర్, బేర వేణు గోపాల్, ప్రధాన కార్యదర్శులు వనం నర్సయ్య, దుర్గం ప్రభాకర్, కొలిపాక సదానందం, పట్టణ కార్యదర్శి రెడ్డి అయిలయ్య, తూముల శ్రీనివాస్, తుంగపిండి రాజేష్, ఆడెపు వేణు, సామెల్, మధు, సంపత్ , రవి, రాం రాజేష్, గాదె రాములు, నామని ముత్తయ్య, రాజేష్, సోషల్ మీడియా ఇంఛార్జ్ ముడారపు శేఖర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఇంఛార్జ్ చిప్పకుర్తి శశిధర్, మహిళా నాయకులు పోచంపల్లి లక్ష్మీ, బత్తుల సరిత, రాధ, సమత, యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, సాత్విక్, గాదె రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా మాజీ సీఎం
# నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు





- ముఖ్యఅతిథిగా పాల్గొన్న.. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 వైరా (అక్షరం న్యూస్)

వైరా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన అన్న ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, పొదిల హరినాథ్, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దొడ్డ పుల్లయ్య, అధికార ప్రతినిధి పమ్మి అశోక్, జనరల్ సెక్రటరీ పణితి శ్రీనివాస్ రావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్, మాజీ ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, ధర్నా రాజశేఖర్, కౌన్సిలర్ పణితి సైదులు, పాలేటి నరసింహారావు, మిట్టపల్లి నాగి, జాలాది రామకృష్ణ, నార్వనేని అశోక్, వాంకుడోత్ భిక్యా, సయ్యద్ అన్వర్, తోటకూర గోపి, నారపోగు రవి, మెరుగు వెంకటి, కంభంపాటి సత్యనారాయణ, వున్నవరపు ఏడుకొండలు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు, టీడీపీ మండల అధ్యక్షులు కిలారు సురేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీడీపీ నాయకులు మోత్కూరి వెంకటేశ్వర రావు, మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఈడీ దాడులకు సిపిఐ(ఎం) భయపడదు

- బిజేపి అనుబంధ సంస్థగా మారిన ఈడీ..
- ఎన్నికల బాండ్ల సేకరించని ఏకైక పార్టీ సిపిఐ(ఎం)
- నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన మోడీ
- సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్.
- వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన, దిష్టిబొమ్మ దగ్ధం



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 వైరా (అక్షరం న్యూస్)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సిపిఐ(ఎం) నేతలను టార్గెట్ చేసి కేంద్ర దర్యాప్తు సంస్థలతో రాజకీయ దాడి చేస్తుందని, సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు, కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరై విజయన్ పై మోడీ రాజకీయ కక్షతో చేయిస్తున్న ఈడీ దాడులకు సిపిఐ(ఎం) పార్టీ భయపడదని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంక సుధాకర్ అన్నారు. గురువారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పినరయ్ విజయన్ పై ఈడీ దాడులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. మోడీ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ సిపిఐ(ఎం) విలువలతో కూడిన రాజకీయాలు చేస్తుందని, కార్పోరేట్ సంస్థల నుంచి ఎన్నికల బాండ్ల సేకరించని ఏకైక పార్టీ సిపిఐ(ఎం) అని గుర్తు చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి స్వార్ధ రాజకీయాల కోసం వినియోగిస్తుందని, ఈడి బిజెపి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. ఒకవైపు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ ప్రజలపై తీవ్ర భారాలు మోపుతూ మరోవైపున ప్రతిపక్షాలు, కేంద్ర ప్రభుత్వం అవినీతిని ప్రశ్నించే వ్యక్తులపై మోడీ ఈడీ దాడులు చేయిస్తూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. మోడీ, ఈడి చేస్తున్న దాడులను సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజాస్వామిక, లౌకిక శక్తులను కలుపుకొని కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి బత్తిరన్న, గుడిమెట్ల రజిత, బొంతు సమత, కంసాని మల్లికాంబ, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, షేక్ నాగుల్ పాషా, యనమద్ది రామకృష్ణ, మాడపాటి మల్లికార్జునరావు, మాడపాటి వెంకటేశ్వరరావు, మాడపాటి రామారావు, నారికొండ అమరేంద్ర, వడ్లమూడి వెంకటరావు, దేవుళ్ళ కృష్ణ, వేల్పుల మైఖేల్, ముగ్గు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 /తల్లాడ (అక్షరం న్యూస్)

ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదిన వేడుకలను తల్లాడ మండలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తల్లాడ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ స్థానికులు వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మతసామరస్యానికి, స్నేహ సంబంధాలకు బక్రీద్ పండగ ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్. ఈసూబ్, అక్బర్, మస్తాన్, బాబు, గాలిబ్, సొందు, బాబా, లాల్ మియా, మెహరాజ్, డాక్టర్ సైదా, జి క్రియ , మున్నా, జానీ, అజీజ్, యాకూబ్ పాషా, ముజిద్ మౌలి సాబ్, చందు పాషా, ముస్తఫా, సలీం, అజీజ్, రఫీ, అలీ, నాగులు మీరా, అన్వర్, జాన్ పాషా, బారల్లి, బాజీ, నిజాముద్దీన్, మదర , దాదా, లాల్మియా, సమీర్ యాకూబ్ పాషా సుభాని, బడే మియా, జానీ,అబ్దుల్ రెహమాన్, చిన్నారులు పాల్గొన్నారు.

## టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు

● ఏలూరి కుటుంబానికి తప్పిన ముప్పు




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 వైరా (అక్షరం న్యూస్)

తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కుటుంబానికి భారీ ముప్పు తప్పింది..ఖమ్మం జిల్లా వైరా మండలం గొల్లపూడి గ్రామం వద్ద వైరా-మధిర మార్గంలోని ఓ రైతు వ్యర్థాలకు నిప్పంటించగా, అగ్నికీలల కారణంగా ఓ చెట్టుకు కూడా నిప్పంటుకుంది..దీంతో ఆ భారీ వృక్షం ఏలూరి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న కారుపై పడింది.. దీంతో కారు బోల్తా పడింది..ఘటనలో కారు ధ్వంసం కాగా, కారులో ప్రయాణిస్తున్న ఏలూరి శ్రీనివాసరావు తల్లి, తండ్రి, భార్య, కారు డ్రైవర్ స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు.

## ఎన్‌టీపీసీ కార్మికులకు కీలక సమస్యల పరిష్కారానికి సానుకూల సంకేతాలు బి ఎం ఎస్ కార్యదర్శి సాగర్ రాజు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్‌టీపీసీ కార్మికులకు ఊరటనిచ్చే కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయని ఎన్‌టీపీసీ రామగుండం గుర్తింపు యూనియన్ భారతీయ మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి ఎన్. సాగర్ రాజు తెలిపారు.ఈ రోజు జరిగిన జాతీయ స్థాయి సంయుక్త పరస్పర చర్చల సమావేశం సందర్భంగా అఖిల భారత భారతీయ మజ్దూర్ సంఘ్ అధ్యక్షుడు, కేంద్ర ఎన్‌బీసీ నాయకుడు ఎస్. మల్లేశం మరియు అదనపు కేంద్ర ఎన్‌బీసీ నాయకుడు ఆర్.ఎన్. గణేష్ ఎన్‌టీపీసీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్‌ను వ్యక్తిగతంగా కలిసి కార్మికుల ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కార్మికుల పక్షాన వినిపించిన ప్రధాన డిమాండ్లపై సిఎమ్‌డీ సానుకూలంగా స్పందించి పలు అంశాలకు సూత్రప్రాయ అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు.ముఖ్యంగా ఉద్యోగుల పదవీ విరమణ వైద్య పథకానికి సంబంధించిన సేవా కాల పరిమితిని తగ్గించాలని నాయకులు కోరారని తెలిపారు. ఈ అంశంపై యాజమాన్యం అనుకూలంగా స్పందించినట్లు చెప్పారు.అలాగే రామగుండం ప్రాంతంలో పదవీ విరమణ వైద్య పథకానికి అర్హత కోల్పోయిన బాధితులు అధిక సంఖ్యలో ఉన్నందున, వారికి ఒకేసారి ప్రత్యేక పరిష్కార విధానం ద్వారా అర్హత కల్పించాలని నాయకులు బలంగా విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ఈ సమస్యను యాజమాన్యంతో జరిగే ప్రతి చర్చా వేదికలోనూ ప్రస్తావిస్తున్నామని తెలిపారు.కార్మికులకు ఆధునిక సాంకేతిక సౌకర్యాల భాగంగా ల్యాప్‌టాప్‌లు అందించే ప్రతిపాదనకు కూడా సూత్రప్రాయ అంగీకారం లభించినట్లు పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఉద్యోగుల కోసం విద్యుత్ కార్ల రుణ సౌకర్యాన్ని ప్రవేశపెట్టే అంశానికీ అంగీకారం లభించినట్లు తెలిపారు.ఇక పదవీ విరమణ అనంతరం ఉద్యోగుల కుటుంబాలకు ఇబ్బందులు తలెత్తకుండా కొన్ని నిబంధనలకు లోబడి ఒక సంవత్సరం పాటు గృహ వసతి కల్పించే అంశంపైనా సానుకూల నిర్ణయం వెలువడినట్లు పేర్కొన్నారు.ఈ అన్ని అంశాలపై రాబోయే ఎన్‌బీసీ సమావేశంలో సమగ్రంగా చర్చించి తుది ఉత్తర్వులు జారీ చేసే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.గతంలో పనితీరు ఆధారిత ప్రోత్సాహక వేతనాల సాధన కోసం ఎస్. మల్లేశం యాజమాన్యంతో పాటు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో నిరంతర పోరాటం చేసి విజయాన్ని సాధించిన విషయం కార్మికులకు తెలిసిందేనని, అదే స్ఫూర్తితో ప్రస్తుతం కూడా కార్మికుల సమస్యలను జాతీయ స్థాయిలో సమర్థవంతంగా ప్రస్తావించి సానుకూల ఫలితాలు సాధిస్తున్నారని ఎన్. సాగర్ రాజు తెలిపారు.

# అండర్ డ్రైనేజీ పనుల నిర్లక్ష్యం

- గుంతల మయంగా మారిన సూర్యాపేట
- వర్షాకాలానికి ముందే మరమ్మతులు పూర్తి చేయాలి..
- టిఆర్పీ పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు డిమాండ్...
- స్పందించకపోతే మున్సిపాలిటీ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిక..



సూర్యాపేట మే 28(అక్షరం న్యూస్ ):

పట్టణంలో నెలల తరబడి కొనసాగుతున్న అండర్ డ్రైనేజీ మరమ్మతు పనుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ) పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు ఆరోపించారు. వెంటనే పనులను పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని, మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని టిఆర్పీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పట్టణంలోని పలు ప్రధాన రహదారులు, కాలనీల్లో అండర్ డ్రైనేజీ పనుల పేరుతో రోడ్లను తవ్వి అలాగే వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 48 వార్డుల పరిధిలో ఏ వీధిని చూసినా గుంతలే కనిపిస్తున్నాయని,వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గత నవంబర్ నెలలోనే టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో అండర్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ పాదయాత్ర నిర్వహించినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించలేదని విమర్శించారు. ప్రజల సమస్యలపై పాలకులు పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు.జూన్ నెల నుంచి వర్షాకాలం ప్రారంభం కానుండగా, మరోవైపు పాఠశాలలు కూడా ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు, స్కూల్ బస్సులు, ఆటోలు, సాధారణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. వర్షాలు పడితే గుంతలు నీటితో నిండిపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అత్యవసర సేవలకు సంబంధించిన అంబులెన్సులు, ఇతర వాహనాల రాకపోకలకు కూడా ఆటంకం కలిగే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.పట్టణ ప్రజలు ప్రతిరోజూ దుమ్ము, మట్టి, ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. కోట్లాది రూపాయల నిధులతో చేపడుతున్న పనులు నత్తనడకన సాగడం వెనుక కారణాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని వర్షాకాలానికి ముందే అండర్ డ్రైనేజీ పనులను పూర్తిచేసి రోడ్లను పునరుద్ధరించాలని కోరారు. లేనిపక్షంలో టిఆర్పీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు (ఎస్) మండల అధ్యక్షుడు బొల్లె సైదులు, సూర్యాపేట మండల అధ్యక్షుడు సోమగాని లింగస్వామి, పెన్‌పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య యాదవ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోల కరుణాకర్, వల్లాల సైదులు, ఆరాల రమేష్ యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు సూపర్ సైదులు, బోడపట్ల మధుగౌడ్, చింతల మురళి, వట్యాల శేఖర్, కాంటేకార్ రఘుమోహన్, కోటేష్, విజయ్, వంశీ, అనిల్, ఉడుత పవన్, కుమార్ రాజు, కోలగాని వెంకన్న, చాంప్ల, దీపమాల, వర్రె కవిత యాదవ్, గుండారపు సంజన ఆర్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# తమిళ రాజకీయాల్లో విజయ్ ఎత్తులు !



హైదరాబాద్,మే28 తమిళనాడు రాజకీయాలు రసవత్తర మలుపులు తిరుగుతున్నాయి. మద్దతుల ఇచ్చిన అన్నా డిఎంకె ఎమ్మెల్యేలు మళ్లీ పళనిస్వామి చెంతకు చేరారు. మేమంతా మీ వెంటే అని ప్రకటించారు. ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం మనలేదని డిఎంకె నేత స్టాలిన్ ఇప్పటికే శాపనార్థాలు పెట్టారు. ఈ స్థితిలో కాంగ్రెస, లెఫ్, ముస్లిం పార్టీల మద్దతు బొటాబొటిగా ఉంది. దీంతో మరో ఐదేళ్లపాటు లాక్కురావడం అంత సులభం కాదు. ఎందుకంటే ఐదారు సీట్ల మద్దతుతో వారి గొంతెమ్మ కోర్కెలు తీర్చడం సిఎం విజయ్‌కు తలనొప్పిగా పరిణమించవచ్చు. ఈ క్రమంలో సొంతగా బలం కోసం టివికె అధినేత, సిఎం కొత్త ఎత్తులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ద్రవిడ పార్టీలకు చెక్ పెట్టడంతో పాటు తమిళనాట పాతుకు పోయేందుకు రాజకీయంగా ఎత్తులు వేస్తున్నట్లు పరిస్థితులు తెలియచేస్తున్నాయి. చిల్లర పార్టీలతో కలిసి నడిచేకంటే సొంతగా బలం సమకూర్చుకోవడం ఉత్తమమని ఆయన భావనలో ఉన్నారు. అందుకే ఇటీవల అన్నాడిఎంకెకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి విజయ్ పంచన చేరారు. వారు ఉప ఎన్నికల్లో టివికె పార్టీ పక్షాన గెలిస్తే సొంతబలం పెరగవచ్చు. ఇలా సొంత బలం కోసం అవసరమైన ఇతర పార్టీల్లోని ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలన్న ఎత్తుగడలో సిఎం విజయ ఉన్నట్లు సమాచారం. ఓవైపు ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో అభిమానం పెంచుకోవడంతో పాటు, పార్టీ బలాన్ని పెంచుకునేలా టివికె చీఫ్ ఎత్తుడగులు సాగుతున్నాయి. అధికారంలో ఉంది మన ప్రభుత్వమే అని డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ పార్టీ కార్యకర్తలతో అన్నట్లు విస్తృత ప్రచారంలో ఉంది. మరో సందర్భంలో విజయ్ ప్రభుత్వం కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని ఆయనే వెల్లడించారు. ఈ మాటల్ని అనుసరించి.. టీవీకే ప్రభుత్వాన్ని తాను నియంత్రించేస్థాయిలో ఉన్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది టీవీకేకు మింగుడు పడటంలేదు. మరోవైపు అన్నాడీఎంకే చీలికల కారణంగా మద్దతుగా నిలిచిన 25 మందిలో కొందరు మంత్రి పదవుల్ని ఆశించినట్లు ప్రచారంలో ఉంది. మంత్రివర్గ విస్తరణలో వారికెలాంటి స్థానం లేకపోవడం, కాంగ్రెస్ లో ఇద్దరికి దక్కడంతో పాటు డీఎంకే కూటమిలోని ఐయూఎంఎల్, వీసీకేకు చెరొక మంత్రిపదవి ఇవ్వడంతో అన్నాడీఎంకే చీలిక శ్రేణులు అసంతృప్తిగా ఉన్నట్లు తేలింది. డీఎంకే అధిపత్యం తగ్గించే వ్యూహంలో.. అన్నాడీఎంకే చీలిక ఎమ్మెల్యేలు తమవైపు ఉండటాన్ని లాభంగా మలచుకోవాలని టీవీకే చూస్తోంది. తమ పార్టీలోకి రావాలంటే రాజీనామాలు చేయాలనే షరతు విధించినట్లు విశ్వసనీయంగా చెబుతున్నారు. ఇందులో భాగంగానే నలుగురు రాజీనామా చేసి టీవీకేలో చేరారు. రాజీనామాలు చేసేందుకు మరికొందరు అన్నాడీఎంకే చీలికవర్గం ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. టీవీకేకు అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో.. ఆ పార్టీకి మద్దతిచ్చే పక్రియలో రెండు ప్రధాన కూటములు ఎవరి ఆట వారు ఆడుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు విజయ్ కొత్త ఆట మొదలుపెట్టారు. పలువురు ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి విజిల్ గుర్తుపై బరిలోకి పంపి.. వారిని గెలిపించి.. ఇతర పార్టీల మద్దతు లేని సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల అసెంబ్లీలో జరిగిన బల ప్రదర్శనలో టీవీకే ప్రభుత్వం అనూహ్య మద్దతు కూడగట్టుకుంది. ఏకంగా 144 ఎమ్మెల్యేల బలాన్ని అందుకుంది. ఈ సంఖ్యలోనే అనేక వ్యూహాలు కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టీవీకేపై ఆధిపత్యం కోసం ఇటు డీఎంకే కూటమి, అటు అన్నాడీఎంకే ఓ వర్గం అంతర్గత వ్యూహాల్ని రచించినట్లు తెలుస్తోందంటున్నారు. అంతర్గత నిర్ణయాల కారణంగా తమ కూటమిలోని వీసీకే, ఐయూఎంఎల్, సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన 8 సీట్లను టీవీకే మద్దతుగా ఇచ్చారు. మరోవైపు టీవీకేతో జట్టుకట్టిన కాంగ్రెస్‌కు 5 సీట్లు, ఏఎంఎంకే నుంచి బయటికి వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా మద్దతిచ్చిన కామరాజ్ ఓటు కలిపి.. టీవీకేకు 119 సీట్ల వచ్చింది. కోర్టు ఆంక్షలతో తిరపత్తూర్ ఎమ్మెల్యే ఓటింగ్‌కు పాల్గొనలేదు, తిరుచ్చి తూర్పుస్థానం ఖాళీగా ఉండటం, స్పీకర్ ఓటు లెక్కలోకి లేకపోవడంతో టీవీకే బలం 105గా ఉంది. ఇతరుల మద్దతుతో ఓటింగ్‌కు ముందే మ్యాజిక్ ఫిగర్ దాటినట్లు అంచనాలు వచ్చాయి. ఇక అసెంబ్లీలో ఓటింగ్ జరుగుతున్న క్రమంలో అన్నాడీఎంకే చీలికవర్గం నుంచి అనూహ్యంగా మరో 25 ఓట్లు దక్కాయి. దీంతో బలం 144కు చేరింది. రెండు కూటముల నుంచి టీవీకేకు బలం అందడంతో వచ్చే 6నెలలదాకా ప్రభుత్వం కూలడానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిన్లటైంది. మద్దతు పార్టీల సంగతి అటుంచితే.. ఇప్పటికిప్పుడు టీవీకే నెమ్మదిగా బలపడుతోంది. సొంతంగా 107 స్థానాలు దగ్గరున్నాయి. 5 కాంగ్రెస్, ఒక స్వతంత్రతో పాటు ప్రస్తుతం ఖాళీగా ఉన్న 5 అసెంబ్లీ స్థానాల్లో గెలిస్తే.. 118 స్థానాల బలమొస్తుంది. అన్నాడీఎంకే చీలిక వర్గంలోని మరికొందరు రాజీనామాలకు సిద్ధపడి టీవీకే గుర్తుపై పోటీ చేసే అవకాశమొస్తే మ్యాజిక్ ఫిగర్ 118ని దాటి స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని రాజకీయ విశ్లేషకుల్లో చర్చ సాగుతోంది. తిరుచ్చి ఈస్ట్‌లో విజయ్‌కు 91,381 ఓట్లు వచ్చాయి. ఈయన డీఎంకేపై 27,416 ఓట్లతో గెలిచారు. ఇక్కడ అన్నాడీఎంకే చీలికవర్గ బలం తోడైతే అవలీలగా లక్ష ఓట్లు దాటొచ్చనేది అంచనా. రాజీనామాలు చేసిన స్థానాల్లో.. చెంగల్పట్టు జిల్లా మదురాంతకం(ఎస్సీ), తిరునెల్వేలి జిల్లా అంబాసముద్రం కలుపుకుని ఇప్పుడు తొలి 3 స్థానాల పార్టీలు టీవీకేవైపు ఉండటంతో ఇక్కడ లక్షన్నర ఓట్లకు తగ్గని బలముంది. 4 రాజీనామా స్థానాల్లో తిరిగి టీవీకే అభ్యర్థి గెలిచే అవకాశాలు సమృద్ధిగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇలా మరిన్ని స్థానాలు విజయ్‌కి తోడై అవలీలగా, ఒంటరిగా టీవీకే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, తద్వారా డీఎంకే ప్రభావాన్ని లేకుండా చేయడంతో పాటు స్వేచ్ఛగా పాలన అందించే దిశగా అడుగులు వేసే అవకాశాన్ని టీవీకే పరిశీలిస్తోంది. ఈ సమీకరణాలతో విజయ్ రాష్ట్రంలో మరింత బలపడాలని చూస్తున్నారు. అదే జరిగితే ద్రవిడ పార్టీలకు మనుగడ కష్టమే.

## పశ్చిమాసియాలో సడలని ఉద్రిక్తతలు

### అమెరికా దాడులకు ప్రతీకార దాడులు

టెహ్రాన్,మే28 పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు శాంతి ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగానే.. అమెరికా- ఇరాన్ మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. హర్మూజ్ సమీపంలో అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్ క్షిపణులు ప్రయోగించింది. అగ్రరాజ్య సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టింది. హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ సైనిక స్థావరాలపై అమెరికా దళాలు దాడులు చేశాయి. ఇది జరిగిన కాసేపటికే బందర్ అబ్బాస్ పోర్టు వద్ద కూడా పలుమార్లు పేలుడు శబ్దాలు వినిపించాయి. ఈ దాడులను ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ దురాక్రమణ చర్యగా అభివర్ణించింది. అమెరికా పదే పదే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తుందని ఇరాన్ ఆరోపించింది. ఇలాంటి దురాక్రమణలు కొనసాగితే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. అంతేగాక, తాజా దాడులకు ప్రతీకారంగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్‌లను తాము లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జీసీ తెలిపింది. కానీ, అది ఎక్కడి స్థావరం అనే విషయాన్ని వెల్లడించలేదు. అయితే తమ గగనతలంపైకి క్షిపణులు, డ్రోన్‌లు దూసుకొచ్చాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. వాటిని సమర్థవంతంగా అడ్డుకున్నట్లు వెల్లడించాయి.

## ఎన్టీఆర్‌కు ప్రధాని మోడీ నివాళి



న్యూఢిల్లీ,మే28: మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని ఓ పోస్టు పెట్టారు. 'మహనీయులు ఎన్టీఆర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు. పేదలకు, అణగారిన వర్గాలకు గౌరవాన్ని కల్పించే దిశగా ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకితభావం నేటికీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంది. చలనచిత్ర రంగానికి ఆయన అందించిన సేవలు తరతరాలను అలరిస్తూనే ఉన్నాయి. ఆయన జీవితం, ఆశయాలు ఎంతోమందికి అపారమైన స్ఫూర్తిని అందిస్తూనే ఉంటాయి. నా మిత్రుడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీఏ ప్రభుత్వం, ప్రజల కోసం ఆయన కలలుగన్న ఆశయాలను సాకారం చేయడానికి కట్టుబడి ఉంది' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- గొల్లపూడిలో ఎన్టీఆర్ విహానికి దేవినేని నివాళి
- ఆత్మగౌరవాన్ని ప రిచయం చేసిన మహానేత అని అంజలి



విజయవాడ,మే28: మాజీ సీఎం నందమూరి తారక రామారావు 103వ జయంతిని గొల్లపూడిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొని నివాళులు అర్పించారు. ఎన్టీఆర్‌కు పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దేవినేని ఉమ మాట్లాడారు. ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని కీర్తించారు. రాముడుగా, కృష్ణుడుగా చెరగని ముద్ర వేసి రాజకీయ రంగంలో ధ్రువతారగా వెలిగారని ప్రశంసించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ 'ఆత్మగౌరవాన్ని' పరిచయం చేసిన ధీరుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కేవలం పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడని ఉద్ఘాటించారు. టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయకత్వంలో పార్టీని కాపాడి.. 44 ఏళ్లుగా బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని దేవినేని ఉమ వ్యాఖ్యానించారు. 1994లో ఎన్టీఆర్ నాయకత్వంలో టీడీపీ ఘన విజయం సాధించడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 'మీకోసం వస్తున్నా' పాదయాత్రతో చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లి 2014లో టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చారని ప్రస్తావించారు. అసత్య ప్రచారాలతో వచ్చిన వైసీపీని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. గుడివాడ వైసీపీ నేతలు ఇప్పటికీ అడ్డూ అదుపూ లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మహిళలను అవమానించిన, దుర్భాషలాడిన వైసీపీ నేతలకు ప్రజలే గట్టి బుద్ధి చెప్పారని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి.. 23 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తోందని దేవినేని ఉమ తెలిపారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవ నినాదాన్ని, చంద్రబాబు ఆత్మవిశ్వాసాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతికి చాటారని వెల్లడించారు. యువగళం ద్వారా లోకేశ్ మూడోతరం నాయకత్వాన్ని నిరూపించుకుని పార్టీని విజయపథంలో నడిపిస్తున్నారని చెప్పారు. నందమూరి బాలకృష్ణ హిందూపురంలో అభివృద్ధి పనులు, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా మరిన్ని సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. నారా భువనేశ్వరి ఆధ్వర్యంలోని ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, ఆరోగ్యం, బ్లడ్ బ్యాంక్, సంజీవని వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ సమన్వయంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందని దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల

# సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- మోడల్ సోలార్ గ్రామాల పథకంలో
- తొలి విడతగా రాష్ట్రంలో 81 గ్రామాల ఎంపిక..
- పీక్ డిమాండ్ 18,542 మెగావాట్లకు చేరినా కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా..
- తడిసిన 9214 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు..
- కేంద్రం నిర్దేశించిన లక్ష్యానికి మించి తెలంగాణలో ధాన్యం కొనుగోలు..
- తెలంగాణ కొనుగోలు చేసిన మొత్తం ధాన్యాన్ని ఎఫ్‌సీఐ ద్వారా కేంద్రం తీసుకోవాలి..
- బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో






వ్యవసాయ పంప్ సెట్ లకు ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్స్ ప్రారంభించి మీడియా సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 28 (అక్షరం న్యూస్)

పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గురువారం బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో మోడల్ సోలార్ గ్రామాల పథకంలో భాగంగా వ్యవసాయ మోటార్లకు ఏర్పాటు చేసిన 7.5 కిలోవాట్ సోలార్ ప్లాంట్లను ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్‌లతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీనీ ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్రంలో మోడల్ సోలార్ గ్రామాల కార్యక్రమం క్రింద రాష్ట్రంలో తొలి విడతలో 81 గ్రామాలను ఎంపిక చేసి ప్రతి గృహానికి 2 కిలోవాట్ల సోలార్ ప్యానెల్లు, వ్యవసాయ మోటార్లకు 7.5 కిలోవాట్ల సోలార్ ప్యానెల్లను మొత్తం 1380 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 27 గ్రామాల పరిధిలో 445 కోట్ల వ్యయంతో 16,837 గృహాలు, 4,371 వ్యవసాయ మోటార్లకు సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా ద్వారా వ్యవసాయం, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్ రంగాలు మరింత అభివృద్ధి చెందుతాయని, తద్వారా రాష్ట్ర పురోగతి వేగవంతం

అవుతుందని పేర్కొన్నారు. 2023-24లో రాష్ట్ర పీక్ విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లు మాత్రమే ఉండగా ప్రస్తుతం అది 18,542 మెగావాట్లకు చేరుకుందని, కేవలం రెండున్నర సంవత్సరాల్లో 3 వేల మెగావాట్లకు పైగా డిమాండ్ పెరిగినా ఎక్కడా చిన్న అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందిస్తున్నామని తెలిపారు.

విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి ఉత్పత్తి పెంపు, అదనపు లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టడం వల్ల విద్యుత్ గ్రిడ్ ఎక్కడా కుప్పకూలకుండా సరఫరా జరుగుతోందన్నారు. పీక్ డిమాండ్ ఎంత పెరిగినా అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా కారణంగా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, అంచనాలకు మించి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా



కొన్నిచోట్ల ధాన్యం తడిసినా ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9214 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని గుర్తించి చివరి గింజ వరకు మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు చేస్తామని, ఆ ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకోకుండా ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు మార్లు కేంద్ర పౌరసరఫరాల మంత్రితో పాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కలిసి తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిన మొత్తం ధాన్యాన్ని ఎఫ్‌సీఐ ద్వారా స్వీకరించాలని కోరినా సానుకూల స్పందన రాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంలో భారత ఆహార సంస్థ కేవలం సగం మాత్రమే కొనుగోలు చేస్తోందని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసేలా భాజపా నాయకులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఖరీఫ్ 2025-26లో కేంద్ర ప్రభుత్వం 60 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం ఇవ్వగా తెలంగాణ ప్రభుత్వం 71.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. రబీ సీజన్‌లో కేంద్రం 51.60 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం నిర్దేశించగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, మరో 75 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిన మొత్తం ధాన్యాన్ని భారత ఆహార సంస్థ ద్వారా కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని డిప్యూటీ సీఎం డిమాండ్ చేశారు. కేంద్రం నిర్దేశించిన లక్ష్యానికి మించి ధాన్యం కొనుగోలు చేయడం వల్ల తెలంగాణ ప్రభుత్వం రైతులకు 17 వేల కోట్లు మద్దతు ధర కింద చెల్లించిందన్నారు. గత పాలకులు 2014 నుంచి 2023 వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారో, గత రెండున్నర సంవత్సరాల్లో తమ ప్రభుత్వం ఎంత కొనుగోలు చేసిందో లెక్కలతో సహా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని, మహానేత వైఎస్సార్ ఈ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్నరకం వడ్లకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తోందన్నారు. మొక్కజొన్న పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయడం వల్ల ప్రతి రైతు 20 వేల నుంచి 25 వేల వరకు లాభపడ్డారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రాగా, 2 లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించడం జరిగిందన్నారు. చింతకాని, ముదిగొండ, బోనకల్ మండలాల్లో ధాన్యం కొనుగోలు కొంత మేరకు పెండింగ్‌లో ఉందని, మరో వారం రోజుల్లో పూర్తిస్థాయిలో కొనుగోళ్లు పూర్తి చేస్తామని తెలిపారు.

ధాన్యం రవాణా కోసం ఎవరికి ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సీరియల్ నెంబర్ వారీగా లారీలను పంపిస్తూ రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి చేసుకునే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ధాన్యం రవాణా కోసం డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రెడ్కో ఎండీ అనిల, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్, ఎన్‌పీడీసీఎల్ ఎస్ ఈ శ్రీనివాస చారి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609